నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 22, డిసెంబర్ 2022 16 పేజీలు






2లో...

## రానున్న ఎన్నికల్లో కీలక పాత్ర

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు



# మళ్లీ మాస్క్.. తప్పదా?

చాపకింద నీరులా విస్తరిస్తున్న కోవిడ్

ఆందోళనలో ప్రజలు

పెళ్లిళ్ల నేపథ్యంలో జాగ్రత్తలు

తప్పనిసరి అంటున్న నిపుణులు

**నల్లగొండ టౌన్, ప్రభాతవార్త :** చైనా, జపాన్, అమెరికా లాంటి దేశాలలో మరలా కరోనా వైరస్ విజృంభించడంతో కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ, మాస్కులు తప్పనిసరి ధరించి ప్రభుత్వ సూచనల మేరకు నడుచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రానున్న రెండు, మూడు నెలలు విపరీతమైన పెండ్లిళ్లు, ఆయా రకాల దావత్‌లు ఉండడంతో జన సమూహం ఎక్కువ ఉండడంతో వైరస్ వ్యాప్తి ఎక్కువగా జరిగే అవకాశం ఉండడంతో మాస్కు తప్పనిసరిగా ధరించి చేతులను శుభ్రంగా శానిటైజర్‌తో శుభ్రపర్చుకుని గుంపులు గుంపులుగా కాకుండా ఉంటే వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు దోహదపడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



2 లో..



# రేషన్ సకాలంలో పంపిణీ చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** రేషన్ షాప్ డీలర్లు సకాలంలో కార్డుదారులకు సక్రమంగా రేషన్ పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పట్టణంలోని సంతోష్‌నగర్‌లోని చౌక ధరల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈపాస్ మిషన్, తూనిక యంత్రాలను పరిశీలించారు. రేషన్ షాపులలో ఫిర్యాదుల పేటికతో పాటు, ధరల సూచిక ప్రదర్శించాలని, చౌక ధరల దుకాణాల డీలర్లు సకాలంలో షాపులు తెరచి కార్డుదారులకు రేషన్ సక్రమంగా పంపిణి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ ఉపెందర్, రేషన్ షాపు డీలర్ల జిల్లా అధ్యక్షులు రాజయ్య, గౌరవ అద్యక్షులు మన్నె యాదగిరి, కోశాధికారి ఎడ్ల ఉమాధర్మన్‌రెడ్డి, డీలర్లు ఆకుల శ్రీనివాస్, నారాయణరెడ్డి, గణేష్‌రావు, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ

2లో...

# లక్ష్యంతో పని చేయాలి

**మట్టంపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త**

పోలీసులు లక్ష్యంతో పని చేయాలని అపుడే అనుకున్నది సాధించవచ్చని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సిఐ రామలింగారెడ్డి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సిబ్బంది వివరాలు, సిబ్బంది కిట్‌లను ఎస్పీ పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ డైరీని తనిఖీ చేసి మండల పరిధిలో తరుచుగా నమోదువుతున్న నేరాలు, ఫిర్యాదుల వివరాలు, కేసుల స్థితిగతులు తెలుసుకున్నారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకొని బాధితులకు వెంటనే న్యాయం జరిగే విధంగా వేగవంతమైన దర్యాప్తు చేయాలని, ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

# ధరణిలో భూ సమస్యలు పరిష్కారం చేయాలి

**అదనపు కలెక్టర్**

**మోతె, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దరణిలో నేటికి పరిష్కారం కానీ భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. నేటికి ఓటర్లుగా నమోదు చేసుకొని వారు త్వరగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పి. యాదగిరి, డిప్యూటి తహాశీల్దార్ యస్. సూరయ్య తదితరులు పాల్గొన్నారు.



2లో...

# మళ్లీ మాస్కు తప్పదా!

(మొదటి పేజీ తరువాయి..)

మొన్నటి వరకు జనాలకు భయం గుప్పిట్లో పెట్టిన కరోనా గురించి అందరికీ తెలిసిందే. నల్లగొండ జిల్లాలో డిసెంబర్ 20వ తేదీ వరకు ఒక్క పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదని జిల్లా వైద్యాధికారులు తెలిపారు. చైనాలో కరోనా రోజు రోజుకు పెరిగి పోతుంది. వారం రోజులలో లక్షల కొద్ది కేసులు చైనాలో పెరగడంతో ఈ నవంబర్, డిసెంబర్ నెలల్లోనే కరోనా కేసులు పెరిగాయి. వైరస్ వెలుగులోకి వచ్చిన తరువాత ప్రతిసారీ ఈ నెలల్లోనే వ్యాప్తి కనిపిస్తుంది. గతేడాది వెలుగులోకి వచ్చిన ఒమిక్రాన్ వేరియెంట్ కూడా ఈ సమయంలోనే భారత్‌లో కేసులు పెరిగాయి. ఈ మేరకు ప్రస్తుతం చైనాలో పెరుగుతున్న కేసులు భారతదేశానికి కూడా కొత్త ముప్పుగా మారతాయా అనే ప్రశ్న తలెత్తుతుంది. భారత్‌లో కరోనా లెక్కలను పరిశీలిస్తే గత 24 గంటల్లో 408 కేసులు నమోదయ్యాయి. గత కొన్ని రోజులుగా దేశంలో కోవిడ్ కేసులు అత్యల్ప స్థాయిలో ఉన్నాయి. దేశంలోన్ని అన్ని రాష్ట్రాల్లో పరిస్థితులు అదుపులో ఉన్నాయి. ఈ వైరస్ కారణంగా మరణాలు లేవు. ఆసుపత్రిలో చేరే వారు కూడా భారీగా తగ్గారు. యాక్టివ్ కేసులు కూడా 6 వేలలోపు తగ్గాయి. పాజిటివిటీ రేటు తగ్గుతుంది. కొత్త వేరియంటేషన్లు గుర్తించేందుకు టెస్టులు నిర్వహించాలని నిపుణులు కోరుతున్నారు. ఒమిక్రాన్ కొత్త రూపాంతరం ఉనికి పెద్దగా కనిపించడం లేదు. దేశంలో కోవిడ్ అంటువ్యాధి దశలో ఉందని, పెళ్లిళ్ల సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చెబుతున్నారు. రానున్న రోజుల్లో దేశంలో భారీగా పెళ్లిళ్లు జరగనున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. చైనాలో కొత్త వేరియెంట్ రిపోర్టు వచ్చి ఉంటే దాని వల్ల కేసులు పెరిగేవి. ఇతర దేశాలలో కూడా ప్రమాదం ఉండవచ్చు. కానీ ప్రస్తుతానికి అలాంటి అవకాశం లేదు. అందుకే చైనాలో పెరుగుతున్న కేసుల దృష్ట్యా భయపడాల్సిన అవసరం లేదు. ఏది ఏమైనా కూడా స్వీయ జాగ్రత్తలు పాటించాలని అధికారులు చెబుతున్నారు. రానున్న రెండు నెలల్లో పెళ్లిల్లు, దావతలు ఉన్న నేపథ్యంలో అందరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కేసీఆర్ న్యూట్రిషన్‌కిట్ ఒక చారిత్రాత్మకం

### - బిడ్డ కడుపులో ఉన్నప్పుడు న్యూట్రిషన్ కిట్... డెలివరీ అయిన తరువాత కేసీఆర్ కిట్

### - జిల్లా కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



*కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*

బిడ్డ కడుపులో ఉన్నప్పుడు న్యూట్రిషన్ కిట్... డెలివరీ అయిన తరువాత కేసీఆర్ కిట్‌ను అందిస్తున్నారని, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ఇక చారిత్రాత్మకమం అని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మహిళలు, మాతాశిశు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో కళ్లారా చూస్తున్నామని అన్నారు. గర్బిణీలను రక్తహీనత నుంచి కాపాడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను బుధవారం రామవరం మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లో కిట్లు పథకం ప్రారంభించడం మహిళలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరో మారు నిరూపితమైందన్నారు. జిల్లాలో ఎనీమియా లోపం ఉన్నట్లు చేపట్టిన పలు సర్వేల్లో వెల్లడైందని, అందుకే కొత్తగూడెం జిల్లాలో తొలివిడతలో దాదాపు 16 వేల కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాతాశిశు సంరక్షణకు పెద్దపీట వేస్తుందని, అందుకే మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్‌హిట్ కాగా, ఇదే స్ఫూర్తితో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కిట్లను పూర్తిస్థాయిలో వినియోగించాలని, కుటుంబంలోని వారికి కాదన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనతో పుట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ఈ రోజు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇదొక చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.25 లక్షల మంది గర్బిణీలు ఉన్నారని, దీని కోసం ప్రభుత్వం రూ.50 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ న్యూట్రిషన్ కిట్లలో కిలో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్లు, కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్ ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... తల్లి, బిడ్డ సంరక్షణ కేసీఆర్ బాధ్యత అని చెప్పారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఇంత ఆలోచన ఏనాడూ ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. తల్లిబిడ్డ సంరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు వినియోగం వల్ల పండంటి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందన్నారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... గర్బిణీల్లో రక్తహీనతను తగ్గించడానికి కేసీఆర్ న్యూట్రికిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్బిణీలను సంరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. అందులో మన జిల్లా కూడా ఉండటం ఎంతో సంతోషమని అన్నారు. ప్రతీ గర్బిణీకి రెండుసార్లు ఈ కిట్టు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ చైరపర్సన్ కాపు సీతాలక్ష్మీ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు, డాక్టర్ కుమారస్వామి, డీఎంహెచ్‌వో శిరీష, డీసీహెచ్‌ఎస్ రవిబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ మ్యాథ్స్ టాలెంట్‌లో టాఫర్‌గా నిలిచిన భరత్‌చంద్ర

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :*

శ్రీనివాసరామనుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంఫియడ్ మ్యాథ్స్ టాలెంట్ పరీక్షలో జిల్లా టాఫర్‌గా నిలిచిన ఖమ్మం ఎస్‌విఎం సెంట్రల్ ఫబ్లిక్ స్కూల్ 6వ తరగతికి చెందిన గుండె భరత్‌చంద్ర టాఫర్‌గా నిలిచాడు. బుధవారం హైద్రబద్ రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో ఎన్‌ఐటీ డైరెక్టర్ ఎన్వీ రమణరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



## రానున్న ఎన్నికల్లో కీలక పాత్ర

### టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు

చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో టిడిపి దేశం, తెలుగు రాష్ట్రాల్లో కీలక పాత్ర పోషించడం ఖాయమని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న టిడిపి మమా సభలకు వెల్తున్న సమయంలో చౌటుప్పల్‌లో టిడిపి నియోజవకర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లోని స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ర్యాలీగా ఖమ్మంకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎండి.హన్నుబాయి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, వెంకటేశం పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలున్నారు.

## లక్ష్యంతో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం గ్రామ రిజిస్టర్‌లు, హిస్టరీ షీట్స్, రౌడీషీట్స్,సస్పెక్ట్ షీట్ , పెండింగ్ కేసు ఫైల్ స్, కోర్టు డ్యూటీ విధులు, రిసెప్షన్ విధులు, బ్లూకోటు విధులు, సిసి టిఎన్ఎస్ సిస్టం, సిసి కెమెరాల పనితీరు తదితర వివరాలను క్షుణ్ణంగాతెలు సుకున్నారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని,కమ్యూనిటి కార్యక్రమాల ద్వారా సామాజిక రుగ్మతలు, అసాంఘిక చర్యలలాంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు, బెట్టింగ్‌లు, జూదం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,మ ట్టంపల్లి ఎస్ఐ రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

### -ప్రజల ఆరోగ్య పరిరక్షణపైనే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### -మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కేసీఆర్ న్యూట్రీకిట్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:*



మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల కోసం న్యూట్రీషన్ కిట్లను ప్రవేశపెట్టి అందజేస్తుందన్నారు. కాన్పుల సమయంలో రక్తహీనతతో గర్భిణీలు అనేక సమస్యలు ఎదర్కొంటున్నారని దీనిని గుర్తించి సీఎం కేసీఆర్ పౌష్టిక ఆహారం అందించేందుకు రక్త హీనత ఉన్న జిల్లాల్లో తొలి విడతగా న్యూట్రీషన్ కిట్లు అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి కోట్లాది రూపాయలు కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, తహసీల్దార్ కె.నాగరాజు, ఎంపీడీవో కె.వీరబాబు, ఆర్ఎం డాక్టర్ నరేష్, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు జావీద్‌పాషా, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

*తిరుమలగిరి డిసెంబర్ 21 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. మండలంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచా ర్జ్ ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2018 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. పేదవారికి డబల్ బెడ్ రూం ఇళ్ల నిర్మించడానికి రూ.3 లక్షలు కాకుండారూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెల్లరేషన్ కార్డు లేని వారికి, అర్హులైన వారికి వెంటనేకార్డులు మంజూరు చేయాలన్నారు. రైతులకు రూ.1 లక్ష రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, కెజి టు పిజి ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని, ప్రతి మండలానికి 100 పడకల ప్రభుత్వఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని కోరారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని, 57 సంవత్సరాలు నిండిన అందరికీ వృదా ప్య పించన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి, బస్‌డిపో మంజూరు చేయాలన్నా రు. చౌరస్తాలో ప్రయాణికులకు బస్‌షెల్టర్, మరుగుదొడ్లను ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహ సిల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డిసోమిరెడ్డి, అశోక్, అంజయ్య, వెంకన్న, ఎల్లంల సైదులు, ఎండి.ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# పవర్‌ప్లాంట్‌కు ఫోర్ వే నిర్మించాలని యూత్ కాంగ్రెస్ ఆందోళన

*దామరచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త*

మండలకేంద్రం నుండి నూతనంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వరకు ఫోర్‌వే నిర్మాణం చేపట్టాలంటూ మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ధనావత్ సిద్దునాయక్ ఆధ్వర్యంలో బుధవారం దామరచర్లలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్‌ప్లాంట్‌కు విపరీతంగా వాహనాలరద్దీ పెరిగిందని, దామరచర్ల, తాళ్లవీరప్పగూడెం గ్రామాలలో రోడ్లు ఇరుకుగా ఉండటంతో తరుచుగా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఇటీవల కెసిఆర్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన సందర్భంగా వెంటనే ఫోర్‌వేరోడ్డును నిర్మించాలని అధికారులను ఆదేశించారని, గ్రామస్థులకు, వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా ఊరిమద్యలో నుండి కాకుండా ఊరికి వెలుపల నుండి ఫోర్ వే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మించే వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డుపై నిత్యం నీళ్ల చల్లేలా కర్మాగార యాజమాన్యం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నం మోహన్‌రెడ్డి, గడ్డం నాగరాజు, గాలం వేణు, శ్రీనునాయక్, మహేష్, నాగునాయక్ తదితరు లు పాల్గొన్నారు.



# సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*

సొంత ఇంటి స్థలం ఉంటే ప్రభుత్వం రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ బుధవారం నేరేడుచర్ల తహసిల్దార్ కారా ్యలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర ్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం సొంత స్థలం కలిగి ఉంటే రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారని, కానీ పెరిగిన స్టీల్ ధరలు, సిమెంట్ ధరలు, లేబర్ ఛార్జీలతో ఇంటి నిర్మాణం భారంగా మారిందని, ప్రభుత్వం ఇచ్చే రూ.3 లక్షలు సరిపోవని, కనీసం రూ.6లక్షలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ ధర్నాలో మండల, పట్టణ సిపిఐ కార్యదర్శులు ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి మండల అ ధ్యక్షుడు ఉదర వెంకన్న, రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షుడు మందడి భిక్షం, కొదమగుండ్ల శివ,రాజేష్, హరీష్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.




# కావేరికి మనోధైర్యాన్ని కల్పించిన వైస్ చైర్మన్ శ్రీలతారెడ్డి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో ఎన్‌టిఆర్‌నగర్ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రిని, తమ్ముడిని కోల్పోయి తీవ్ర గాయాలతో హైద్రాబాద్ హాస్పటల్‌లో చికిత్స పొంది రామాపురంలోని ఇంటికి వచ్చిన పిల్లలమర్రి కావేరిని బుధవారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తోటిస్నే హితురాళ్లతో ఆనందంగా కావేరి అడిగిన కోరిక మేరకు సైకిల్ మీద పాఠశాలకు వెళ్తానని ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, బిఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, బిఆర్‌ఎస్ నాయకులు దొంతగాని మారయ్యగౌడ్, గంట సైదులు, టి.శ్రీకాంత్, చెరుకుపల్లి నర్సింహ, ఏలె లక్ష్మణ్, పిల్లలమర్రి శ్రీహరి, నందిపాటి నర్సింహ, ఇంజమూరి ఎల్లయ్య, కడమంచి జాన్, చింతలచెరువు సైదులు, కైరున్‌బి, కొమ్రరాజ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిక

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం రామాపురం, బోడయ్యగూడెం,దాచారం, పాలకీడు మండలంలోని యల్లాపురం, అలింగాపురం గ్రామాలకు చెందిన పలువురు టిఆర్‌ఎస్ నుండి టిడిపిలోచేరగా పట్టణ అధ్యక్షుడు పాల్వాయి రమేష్, టిఎన్‌టియుసి నాయకులు పొనుగోటి జంగయ్య, మండలపార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, తెలుగురైతు నాయకులు గుమ్మడపు నాగేశ్వరరావులు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షుడు పాల్వాయి రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో బలోపేతం అవుతుంది అనడానికి ఈ చేరికలే నిదర్శనమని, ఎలాంటి హామీలు ఆశించకుండా పార్టీలో చేరడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవం రానున్నదని పేర్కొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభకు తరలివెళ్లిన టిడిపి నేతలు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మంలో నిర్వహించిన బహి రంగ సభకు నేరేడుచర్ల, పాలకీడు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో టిడిపి పట్టణ, మండలపార్టీల అధ్య క్షులు పాల్వాయి రమేష్, ఇంజమూరి వెంకటయ్య, టిఎన్‌టియుసి నాయకులు పొనుగోటి జంగారావు, రైతు నాయకులు గుమ్మడపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కావేరి కుటుంబానికి రూ.72వేలు ఆర్థిక సహాయం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీ వ్ర గాయాలైన నేరేడుచర్ల మున్సి పాల్టీ పరిధిలోని రామాపురంకు చెందిన పిల్లలమర్రి కావేరి చికిత్స కోసం సేకరించిన రూ.72 వేలను బుధవారం ఆర్యవైశ్య సంఘం నేతలు రాచకొండ రామ కోటేశ్వర రావు, మాశెట్టి మోహన్, రాచకొండ శ్రీనివాసరావులు కావేరి తల్లి కళ్యాణికి బుధవారం అందజేశారు. కావేరికి మెరుగైన వైద్యసేవలందించి త్వరితగతిన కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా సట్టు శ్రీనివాస్

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ జర ్నలిస్ట్ సభ్యుడిగా నేరేడుచర్లకు చెందిన సట్టు శ్రీనివాస్ నియమితులైనారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించాలని, నూతన హెల్త్‌కార్డులు జారీ చేసి అన్ని కార్పోరేట్ ఆస్పత్రులలో పని చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్ట్‌ల సమస్యలపైన రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు. శ్రీనివాస్ నియామకం పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలువురు రాజకీయ నాయకులు అభినందించారు.

# టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా ఉపాధ్యక్షునిగా వడ్లకొండ గంగాధర్, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

*తిరుమలగిరి డిసెంబర్ 21 ప్రభాతవార్త*





టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా ఉపాధ్యక్షునిగా వడ్లకొండ గంగాధర్, కార్యదర్శిగా బైరబోయిన వెంకటేశ ్వర్లును బుధవారం సూరా ్యపేట యూనియన్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎను ్నకున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ ్మకంతో ఈ అవకాశం కల్పించినందుకు జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారం తమ వంతు కృ షి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ ్యులు చలసాని శ్రీనివాసరావులకు, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ ్ఞతలు తెలిపారు.

## సైన్స్ మెటీరియల్ పంపిణీ

అనంతగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు బుధవారం జడ్పీటీసి నిధులు రూ. 8 లక్షలతో సైన్స్ మెటీరియల్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయలకు పంపిణీ చేశారు. విద్యార్థులు సైన్స్ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర్లు, ఎంఈవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, చలసాని శేఖర్, వెంకటయ్య, లింగారెడ్డి, సుజాత, హరికిషన్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఏపీవో

మునగాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మ ండల పరిధిలోని ముకుందాపురం, నర్సి ంహాపురం గ్రామాల్లోని నర్స రీలను బుధవారం ఏపీవో శైలజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారానికి లక్ష్యంగా నర్స రీల్లో మొక్కలను పెంచాలని సిబ్బందికి సూచించారు. మొక్కల ఎదుగుదలకు పూలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు జానకి ముత్తయ్య, వెంకటేశ్వర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## అయ్యప్ప విగ్రహం బహుకరణ

నడిగూడెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మునగాల శ్రీనివాసరావు మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో అయ్యప్పల ప్రార్థనా మందిరానికి బుధవారం అయ్యప్ప విగ్రహాన్ని బహుకరించారు. రూ. 10 వేలు విలువ చేసే విగ్రహాన్ని అందజేశారు. దేవాలయంలో ఎంతో మంది అయ్యప్ప దీక్షాదారులు నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ముందుకు వచ్చి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి జూలూరు నాగరాజు, అశోక్‌బాబు, రవి, రంగయ్య, మణికంఠ, ఉపేందర్, రామరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చర్చికి రూ.70 వేల విరాళం అందజేసిన ఉప సర్పంచ్ శ్రీనివాస్

దామరచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ఉప్పుతల శ్రీనివాస్ బుధవారం గాంధీనగర్‌లోని రెండవ చర్చికి మరమ్మతుల కోసం రూ.70 వేల నగదును విరాళంగా అందజేశారు. చర్చిపై కప్పులు నిర్మాణానికి గాను దా తలు సహకరించాలంటూ కోరడంతో విరాళాన్ని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధయ ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ బుల్లెట్ ఆనంద్, లక్ష ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామాటీలను మోసం చేయడం సరికాదు

కోదాడ రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త



కోదాడ మున్సిపాలిటీలో ఇటీవల నియామకం చేసిన 70 మంది కామాటీల నియామకం శాస్త్రీయంగా జరగలేదని అధికారుల విచారణలో తేలి ఆ టెండర్లు రద్దు అయ్యాయని మున్సిపల్ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆయన ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు నెలల క్రితం కోదాడ మున్సిపాలిటీలో 70 మంది నియామకంపై ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించిన కలెక్టర్ కమీషనర్‌కు నోటీసులు జారీ చేశారని, ఎటువంటి స్పందన లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించామన్నారు. ఈ విషయంపై హైకోర్టు ప్రభుత్వాన్ని స్పందించాలని తీర్పు జారీ చేసిందన్నారు. అనంతరం స్పెషల్ సెక్రటరీ మున్సిపల్ శాఖకు ఫిర్యాధు చేయగా ఆర్డీఎంఎ శ్రీనివాస్‌రెడ్డి విచారణ చేసి ఎంపిక విధానం అశాస్త్రీయంగా ఉందని విచారణ అధికారి కోదాడ మున్సిపల్ కమీషనర్‌కు చెప్పి నివేదికలు ప్రభుత్వానికి అందించినట్లు తెలిపారు. విచారణ అధికారి నివేదికల ఆధారంగా ఈ నెల 20న ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ నియామకపు టెండర్లు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. గత నెలలో కూడా మరో 10 మందిని నియామకం చేయడం జరిగిందన్నారు. కామాటీల నియామకంలో కౌన్సిల్ తీర్మానం లేకుండా చేశారని, బడ్జెట్ ఆమోదం లేక నేటి వరకు కామాటీలకు వేతనాలు అందడం లేదన్నారు. రాజకీయ పరమైన అంశాలతో పేదలైన కామాటీలు ఇరుకున పడ్డారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా శాస్త్రీయంగా నియామకాలు చేసి బడ్జెట్ ఆమోదంతో కామాటీలను నియామకం చేయాలని డిమాండ్ చేశారు. కామాటీలకు నష్టం జరిగితే సిపిఐ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభకు తరలిన టిడిపి శ్రేణులు

అనంతగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ఖమ్మంలో బుధవారం జరిగిన టిడిపి బహిరంగ సభకు మండలం నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ముందుకుగా అనంతగిరి టిడిపి మండల అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు మండలంలోని ఖానాపురం గ్రామంలో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం బహిరంగ సభతో తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముందు చూపుతో చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధితోనే నేడు రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు సోమపంగు సహదేవ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాన మండప నిర్మాణానికి శంఖుస్థాపన

అనంతగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప ్ప స్వామి దేవాలయంలో శాశ్వత అన్నదాన మండప నిర్మాణం కొరకు బుధవారం శంఖుస్థాపన నిర్వహించారు. దాత తమ్మర రంగారావు జ్ఞాపకార్థం ధర్మపతి ్న, కుటుంబ సభ్యులు అందజేసిన విరాళంతో అన్నదాన మండప నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆలయ ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, బాపూజిరెడ్డి, పందిరి వీరయ్య, యరసాని కుమార్, ముత్తినేని కోటేశ్వరరావు, గురుస్వామి, గాదం లింగయ్య, సంగబోయిన ఉపేందర్, గరిడేపల్లి ఉపేందర్, గాదం శ్రీను, గవిని రామకృష్ణ, ఈదుల యాదగిరి, వద్దెపూడి వీరబాబు, కొండపల్లి రామకృష్ణ, కక్కిరేణి ప్రభాకర్, అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వల్లీ పద్మ మాట్లాడుతూ క్రీస్తు జీవితాన్ని, సందేశాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. క్రీస్తు ప్రేమ సందేశాన్ని ప్రపంచం నలుమూలలా చాటించాలన్నారు. కళాశాల అకాడమిక్ అడ ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీస్తు సందేశమైన నీవలే నీ పొరుగు వారిని ప్రేమించాలని, ఇటువంటి ప్రేమను అందరిలోనూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, అకాడమిక్



డైరెక్టర్ సిహెచ్. నాగార్జునరావు, అధ్యాపకులు నాగరాజు, నరసింహరావు, అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పేట్లు అందించిన దాత శంభులింగం

నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేరేడుచర్లకు చెందిన శ్రీసాయి స్టీల్ నిర్వాహకులు అయిత శంభులింగం రూ.4 వేల విలువ గల 30 భోజనం ప్లేట్లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్ట మాధవి, శ్రీదేవి, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, కోటిరెడ్డి, యాదగిరి, సబియా, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్‌ను అందుకున్న వేమూరి సత్యనారాయణ

మునగాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ బుధవారం హైద్రాబాద్‌లోని ఘంటసాల వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసియా వేదిక కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ఆ సంస్థ యూనివర్సిటీ కోఆర్డినేటర్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్‌జీవో ఫౌండర్, లయన్ క్లబ్ చైర్మన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు.

# మాల్ వెటినగర్ లక్ష్మి టాకీస్‌లో హీరో హీరోయిన్‌లకు సన్మానం

**- సామాజిక సేవా దృక్పథంతో ముందుకు వెళ్లే మరిన్ని చిత్రాలు**

చింతపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లోగల శ్రీలక్ష్మి టాకీస్‌లో ఇటీవల హీరో సాయి కృష్ణ, హీరోయిన్ స్వప్న చౌదరిలు నమస్తే సేట్ జీ చిత్రం రిలీజ్ సందర్భంగా మాల్ పట్టణానికి విచ్చేసారు, ఈ సందర్భంగా హీరో హీరోయిన్‌లను టాకీస్ యాజమాన్యం , ఆర్యవైశ్య సంఘం నాయకులు, అభిమానులు వారిని సాదరంగా ఆ హ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి పూలబొకేలను అందజేశారు. కరోనా సమయంలోజరిగిన యా దృ చ్ఛిక సంఘటనలు ఈ చిత్రంలో చూపించబడ్డాయని, అదేవిధంగా మానవాళికి సామాజిక సేవ, తదితర విషయా లపై ఈ చిత్రంలో కళ్లకు కట్టినట్లు చూపించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ప్రజలు ఎదుర్కొన్న బాధ లు, కుటుంబాలలో నెలకొన్న సమస్యలు తదితర విషయాలపై నమస్తే సేట్ జీ చిత్రంలో చూపించామన్నారు. ఈ సినిమాలో నటించడం చాలా అదృష ్టమని హీరో సాయికృష్ణ, హీరోయిన్ స్వప్న చౌదరిలు పేర్కొన్నారు. ముందు మరిన్ని సామాజిక స్పృహతో కూడిన మరిన్ని చిత్రాలలో నటించేందుకు సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరిని సన్మానించిన వారిలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు ఊరె లక్ష్మణ్, టాకీస్ యజమాని కొత్త కుమార్‌గౌడ్, ఎంపిపి కొందూరు భవాని పవన్‌కుమార్, ఆకుతోట నర్సిహ, పోలె నరేష్, బి.భాస్కర్, పలు వురు ఆర్యవైశ్య సంఘ నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా పంబ ఆరట్టు

**అంబారిపై పురవీధుల్లో ఊరేగిన అయ్యప్పస్వామి**



భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

స్థానిక హరిహరపుత్ర అయ ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవారత్న వెంకటేశ్వరశర్మ ప్రధాన తాంత్రివర్యులు, ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ ఆద్వర్యంలో పంబ హారతి ఉత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, అష్టాదశ కలషపూజ, నవాభిషేకాలు, మూలవిరాట్ అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు దేవాలయం నుండి దేవతా ఉత్స వ మూర్తులతో భువనగిరి పట్టణంలో ఏనుగుపై స్వామివారు ఊరేగారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు చేతులమీదుగా ప్రారంభించబడి పురవీధుల గుండా కోళాటబృందం, కేరళా వాయిద్యం, నాదస్వరం, స్వామివారి వేశాధరణతో డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా అంబారీ ఏనుగు ఊరేగింపు శ్రీలక్ష్మి నర్సి ంహస్వామి దేవాయలం నుండి బయలుదేరి పాతబస్టాండ్, ఆర్బినగర్ చౌరస్తా, వినాయక చౌరస్తా, ప్రిన్స్ చౌరస్తా, ఆజాద్‌రోడ్, సమ్మద్ చౌరస్తా, శంకరయ్య హోటల్, హైదరాబాద్ చౌరస్తాల మీదుగా భువనగిరి పెద్ద చెరువు చేరుకుని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అన్నదాతలుగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, అభిషేక దాతగా చెన్న మహేష్, అంబారి దాతగా గూడూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం చెరువులో వేద గోషల మద్య పలువురి భక్తులు అయ ్యప్ప స్వాముల మద్య పంబ అరట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు వెంట గరుడ పక్షి రాగా కేరింతల మద్య అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బెలిదె వెంకటేశ్, అద్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంగట్టాని, మాజి చైర్మన్ ఐతరాములు, మంచాల ప్రభాకర్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, ఇరుకుల రామకృష్ణ, చామ రవీందర్, చింత రవి, రావుల శ్రీధర్, చీకటిమల్ల రాములు, ఉపేష్, ఎంకోజి, అల్లె నరేష్, సుధాకర్ గౌడ్, సేనాధిపతి విశ్వరూప గురుస్వామి, పోల శ్రీనివాస్ గుప్త, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, తన్నీరు శ్రీనివాస్, పాలకుర్తి వేణుమాధవ్, గూడూరు నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్



నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఇటీవలి అకాల మరణం చెందిన మండలంలోని యల్లారెడ్డిగూడె ం గ్రామానికి చెందిన రేగట్టె నారాయణరెడ్డి తల్లి రేగట్టె లక్ష్మమ్మకు నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ మల్గ బాలకృష్ణ, ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, రేగట్టె మహేందర్ రెడ్డి, నాయకులు , మాజి చెర్వుగట్టు ఆలయ డైరెక్టర్ గద్దపాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడబిడ్డకు పెండ్లి కానుక

**- ఆడబిడ్డను అక్కున చేర్చుకున్న పగడాల ముత్తు**



చింతపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

మర్రిగూడ మండలం క్షుదాభక్షపల్లి గ్రామానికి చెందిన నిరుపేద అయిన మమతకు పెండ్లి జరుగుతున్న విషయం తెలుసుకున్న శ్రీపగడాల కనకయ ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నిరుపేద ఆడబిడ్డకు తాను అన్నగా అన్ని ముందుం డి నడిపిస్తానని పగడాల ముత్తు నిరుపేద ఆడబిడ్డ మమతకు రూ.50 వేలను ఫౌండేషన్ ద్వారా ఆ కుటుంబానికిభరోసా నిలిచి కళ్యాణం కోసం అందజేశారు. మమతకు చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవ డంతో సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకొని పెండ్లికి అయ్యే ఖరు ్చలు తాను భరిస్తానని హామీ ఇచ్చి రూ.50 వే లు అందజేశారు విద్యకు దూరమై ఉన్నటువంటి పిల్లలకు ఆర్థికసహాయంతో చేయడంతోపాటు నిరుపేద కుటుంబాలకు, ప్రమాదాలకు గురైన ఆడబిడ్డలకు సంస్థఅన్ని విధాలుగా సహకరిసు ఒదన్నారు. ఈ కార ్యక్రమంలో వైస్ చైర్మన్ శిరీష, ఫౌండేషన్ సభ ్యలు ప్రవీణ్‌రెడ్డి, జాల గణేష్,పాపయ్య, బాస లక్ష ్మణ్, సిహెచ్.శివలింగం, సైదులు, కొండయ్య తదితరులున్నారు.



# ఖమ్మం బహిరంగ సభకు తరలిన టిడిపి శ్రేణులు

చింతపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఖమ్మంలో జరిగిన టిడిపి బహిరంగ సభకు దేవరకొండ నియోజకవర్గం నుండి సుమారు 1, 000 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ బహిరంగ సభకు తరలి వెళ్లినట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎన్..ప్రసాద్ పేర్కొన్నారు. తెలంగాణలోతెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం సంతరించుకునేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ దిశ నిర్దేశాన్ని సూచించేందుకు ఖమ ్మంలో జరిగే మహాసభతోనే తెలంగాణ వ్యాప్తంగా తెలుగుదేశం క్యాడర్‌ను మళ్లీ పునరుద్ధరించేందుకు చంద్రబాబునాయుడు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణలో అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి 2024లో పసుపుపచ్చ జెండా ఎగురవేయడం ఖాయమని వారు పేర్కొనా ్నరు. బహిరంగ సభకు తరలిన వారిలో జిల్లా అధ్యక్షులు, చింతపల్లి మండల అధ్యక్షుడు వై.రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కుకడాల శ్రీను, జిల్లా నాయకులు వేమూరి వెంకటయ్య, రమేష్, శ్రీను, జంగయ్య, యాదగిరి

# కదిలిన తెలుగు తమ్ముళ్ళ సేన



నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఖమ్మంలో జరుగనున్న తెలంగాణ తెలుగుదేశం మహాసభలకు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ బూటకపు మాటలకు విసిగి పోయిన తెలంగాణ ప్రజలు టిడిపివైపే చూస్తున్నారని అన్నారు.రానున్న ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజార్టీతో బలమైన పార్టీగా ముందుకు వస్తుందని అన్నారు.రానున్న ఎన్నికలకు శంఖారావమే ఈ సభలని వారు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలా మారిందని ఎంతోమంది నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసిల ద్వారా ఆర్థిక సహాయం అందుతోందని అన్నారు నికేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.బుధవారం నార్కట్‌పల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్దిదారులకు 16 లక్షల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు.వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని పేద ప్రజలందరూ సిఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ప్రత్యేక చొరవ తీసుకుని తమ దరఖాస్తులను సంబంధత శాఖ దృష్టికి తీసుకువెళ్ళి తమకు ఆర్థిక సహాయాన్ని అ ందజేసిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబాల సభ్యులు ధన్యవాదాలు తెలిపి ఆత్మీయ సన్మానం చేశారు.కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవయే లక్ష్యంగా పని చేయాలి



నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండలంలో తాను ప్రజలతో మమేకమై వారికి కావలసిన అవసరాలను తీర్చాలని సూచనప్రాయంగా తెలపగానే తన మాటలను ఆచరణలో పెట్టి స్థానిక ప్రజలకు సన్నిహితుడైన వ్యక్తిగత సహాయకులు వర్కాల సందీప్ ప్రజాసేవయే లక్ష్యంగా పని చేస్తూ అందరి మన్ననలను పొందాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం సందీప్ జన్మదిన వేడుకలలో ఆయన పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మరియు మండల నాయకులకు సందీప్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ఉపసర్పంచ్ సిరిపంగి స్వామి,ఎంపిటిసిలు మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య, నాయకులు పసునూరి శ్రీనివాస్, దుబ్బాక శ్రీధర్, భరత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు అండగా కెసిఆర్ సర్కార్

*దేవరకొండ,21డిసెంబర్,ప్రభాతవార్త:*

క్రైస్తవులకు కెసిఆర్ సర్కార్ అండగా నిలుస్తుందని ఎమె ్మల్యే రమావత్ కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ని ఆర్‌డివో కార్యాలయం వద్ద ప్రభుత్వం తరుపున అందిస్తున్న క్రిస్మస్ కానుక 7మండలాల క్రైస్తవులకు దేవరకొండ 300, కొండమల్లేపల్లి 100, పిఏపల్లి150, చింతపల్లి 150,చందంపేట 75, నేరేడుగొమ్ము75,గుండ్లపల్లి 150 రూ. 2లక్షలతో 1000మంది పేద క్రైస్తవులకు ఎమ్మెల్యే బట్టల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం సమాజంలో అన్నివర్గాలకు సముచిత గౌరవం కల్పించడంతో పాటు ఆయా మతాలు,కులాలవారిగా సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చర్చిలో అన్ని వసతులు కల్పించేందుకు కృసి చేస్తుందన్నారు.క్రైస్తవులంతా సంతోషంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరాం, మున్సి పల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, డిండి ఎంపిపి మాదవరం సునీత, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కేసాని లింగారెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ



మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్, మాదవరం జనార్థన్ రావు, ప్రభాకర్‌రావు,బొడ్డుపల్లి కృష్ణ, చిత్రం ఏబోసు, అమృతం, తహసీల్దార్‌లు, పాస్టర్లు , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం ఖాయం

*కోదాడ రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*



ఖమ్మంలో జరిగే టిడిపి బహిరంగ సభకు కోదాడ నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి తొండపు సతీష్, నియోజకవర్గ సీనియర్ నాయకులు ముత్తినేని సైదేశ్వరరావులు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం బహిరంగ సభతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముందు చూపుతో చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధితోనే నేడు రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సి లర్ సామినేని నరేష్, ఉప్పగండ్ల శ్రీనివాసరావు, పిడతల శ్రీనివాసరావు, ఏటుకూరు సురేష్, హబీబ్, నాగేందర్, ఈవిఆర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసరావు, బోసు, సూర్యతేజ, కోపూరు నర్సింహారావు, కోదాడ లక్ష్మీనారాయణ, బాబు, మైకు నాగులు, వట్టికూటి సైదులు, రవిచంద్ర, జగదీష్, సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్‌ను ఉపసంహరించుకోవాలి

*దేవరకొండ,21డిసెంబర్,ప్రభాతవార్త:*



దేవరకొండ ప్రభుత్వ బాలుర కళాశాలలో సమీకృత మార్కెట్‌ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వివిద విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. బుధవారం సంబందిత కళాశాలకు చెందిన విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కళాశాల ఆవరణలో సమీకృత మార్కెట్‌కు స్థలాన్ని కేటాయిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు మైదానం కరువవుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణమే మార్కెట్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని , లేదంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వలమల్ల ఆంజనేయులు, నేనావత్ కుమార్‌నాయక్, యలమల గోపిచంద్, బొడ్డుపల్లి అర్జున్, నేనావత్ కిషోర్, గోపి , సిద్దార్థ, మదు, అనిల్, అరవింద్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

*వేములపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*



మత్స్యకారుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని వేములపల్లి ఎంపిపి పుట్టల సునిత, జెడ్పిటిసి ఇరుగు మంగమ్మలు అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని చెరువుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పిల్లలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సర్కార్ ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. మత్స్యకారులు ఈ అవకాశాని ్న సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార ్యక్రమంలో వైస్ ఎంపిపని పాదూరి గోవర్ధని, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, ఎంపిటిసి చలబట్ల చైతన్య, మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి పందిరి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, మాజీ సర్పంచ్ పందిరి రామకృష్ణ, మాజీ పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, మాజీ సర్పంచ్ పందిరి రామకృష్ణ, మాజీ పిఏసీఎస్ చైర్మన్ పందిరి ప్రతాప్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నర్సింహ, గ్రామపంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రావణ్‌కుమార్‌తో పాటు మత్స్య సహకార సంఘం పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మండల పరిషత్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖి

*అడ్డగూడూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖి నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీల కార్యకలాపాలపై రికార్డులను నమోదు చేయాలని మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి సూచించినట్లు ఎంపిడిఓ చంద్రమౌళి తెలిపారు. వారితోపాటు కార్యాలయ సిబ్బంది తనిఖి సమయంలో రికార్డులన్నీ జిల్లా పరిషత్ సీఈఓకు చూపించినట్లు ఎంపిఓ ప్రేమలత తెలిపారు.



## ఫ్రీజింగ్‌లో పెట్టిన అకౌంట్‌లను ఎత్తివేయాలని కలెక్టర్‌కు వినతి

*మునుగోడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త*



లబ్దిదారుల ఖాతాలలో గొర్రెల పంపిణీ పథకాన్ని నగదు జమ చేసి అకౌంట్లు ఫ్రీజింగ్ చేసిన విధానాన్ని తక్షణమే ఎత్తివేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన తీర్పరి వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల ముందు రెండవ విడత గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాలో నగదు బదిలీగా వేసిన ఖాతాలను ఫ్రీజింగ్ చేయడం మూలంగా గ్రామీణ ప్రాంత రైతులు వ్యవసాయ పంటల డబ్బులను పొందలేకపోతున్నందున ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే చర ్యలు తీసుకుని గొల్ల కురుముల అకౌంట్లను ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌పిఆర్‌డి జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*



పట్టణంలోని ఎన్‌పిఆర్‌డి జాతీయ మహాసభలను జయప్రదం చేయడం కోసం బుధవారం రోడ్డువెంట షాపుల వద్ద విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదరి ్శ వనం ఉపెందర్, జిల్లా అద్యక్షులు సిర్పంగి ప్రకాష్ మాట్లాడుతూ భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని సెయింట్ మెరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 26,27,28 తేదిల్లో జరుగుతున్న జాతీయ మహాసభలను జయప్రదం కోసం అందరూ సహకారం అందించి విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాయకులు మూడు రోజుల పాటు సభల్లో పాల్గొని భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి స్వామి, నాయకులు దేవదాయ బిక్షపతి, ఆనంద్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డిని కలిసిన చేనేత నాయకులు

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*



భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బుధవారం భూదాన్‌పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం ప్రతినిధుల బృందం అధ్యక్షులు పెద్ద శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పురపాలక కేంద్రంలో మహాజన సంఘం భవన నిర్మాణానికి పార్లమెంట్ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేయాల్సిందిగా నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ తమ నిధుల నుండి భవన నిర్మాణానికి రూ.10 లక్షలు సహకారాన్ని అందిస్తామన్నారు. చేనేత సమాజానికి చేనేత కార్మికులకు ఎల్లవేళలా ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్, పద్మశాలి మహాజన సంఘం ప్రతినిధులు అంకం మురళి, సంఘం చంద్రయ్య, గంజి అంజయ్య, కడవేరు చంద్రమౌళి, వనం మల్లేశ్, బోగ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చలిగంటి

**పెన్‌పహాడ్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



టీడబ్ల్యూజేఎప్ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు మంగళవారం సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్ష కార్య దర్శులు రాంబాబు, జానయ్యల ఆధ్వర్యంలో బాలాజీ గ్రాండ్ హాల్లో నిర్వహించిన సమావేశంలో పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చలిగంటి పుల్లా రావును ఆ సంఘం రా ష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన పుల్లారావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నిక పట్ల సహకరించిన టీడబ్ల్యూజేఎప్ జాతీయ, రాష్ట్ర నాయకులకు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పుల్లా రావు ఎన్నిక పట్ల తోటి మండల జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ధ్వస్తంభ ప్రతిష్ట

**మోతె, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

మంల పరిదిలోని తుమ్మగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో ధ్వస్తంభ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ధ్వస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాలొ ్గని కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. అనంతరం భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు ఉమా యాదవ్, తుమ్మగూడెం సర ్పంచ్ కొడకండ్ల నర్సిరెడ్డి, కొడకండ్ల మోహన్‌రెడ్డి, అన్నపరెడ్డి, వెంకట్, అన్నపురెడ్డి అప్పిరెడ్డి, దంపతులు వెంకటేశ్వర్‌రెడ్డి, దంపతులు కొడకుండ్ల కృష్ణారెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిన టిడిపి శ్రేణులు

**మోతె, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే తెలుగుదేశం పార్టీ బహిరంగ సభకు మండలంలోని తెలుగుదేశం పార్ ్టీ శ్రేణులు బారీగా తరలివెళ్లారు. తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బయ్య నారాయన మాట్లాడుతూ ఈ సభతో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిది దోసపాటి రాములు, ఏలూరు గిరిబాబు, సోమేశ్వరరావు, నాయకులు మిడతన పల్లి పర్శరాములు, వెంకటనర్సు, వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరపురపాలక సంఘంను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఆలేరుటౌన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



ఆలేరు నగర పురపాలక సంఘంను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. బుధవారం 12వ వార్డు కుమ్మరి వాడలో ఐదు లక్షల రూపాయల మున్సిపల్ నిదులతో సీసీ రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాయంలో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ జెల్లి నర్సింహులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, బింగి సత్యనారాయణ, కటకం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులుని సన్మానించిన వర్కింగ్ ప్రెసిడెంట్

**ఆలేరుటౌన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కుంబం అనిల్ కుమార్‌రెడ్డి రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఆలేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిరిగిరి విద్యాసాగర్, తన నివాసంలో బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌పేట మాజీ సర్పంచ్ కుల్ల నర్సింహులు, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపగాని వెంకటనారాయణ జన్మదిన వేడుకలు

**ఆత్మకూర్ఎస్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



ఆత్మకూర్ మండలం నెమ్మికల్లు దండు మైసమ్మ తల్లి ఆలయం వద్ద సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్ జన్మదిన వేడుకలు మండల టీఆర్ఎస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. అదే విదంగా మండలంలోని గ్రామాల్లో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## మేరీ మదర్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**నాగారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని మేరీ మదర్ పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రోజ్ మేరీ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లల ఒదరికి క్రిస్మస్ పండుగ యొక్క ఆవశ్యకత గురించి వివరించామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

**నూతనకల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు పెద్దపీట వేస్తుందని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. క్రిస్మిస్ పర్వదిన్నాన్ని పురస్కరించుకొని క్రైస్తవులకు పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించే దుస్తులను మండల కేంద్రంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యేసు క్రిస్తు బోదనలు అనుసరణీయమని వాటిని తప్పక పాటించాలని సూచించారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు.



## పలు ఆటోలపై కేసుల నమోదు

**డిండి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తున్న పలు ఆటోలను పట్టుకొని సీజ్ చేసినట్లు డిండి ఎస్ఐ సురేష్ వెల్లడించారు. ఈమేరకు మంగళవారం ఆయన వివరాలను వెల్లడిస్తూ డిండి మండలకేంద్రంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా పలు ఆటోల్లో పదుల సంఖ్యలో జనాన్ని తరలిస్తుండగా అట్టి ఆటోలను పట్టుకొని కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ఎవరైనా ప్యాసింజర్ ఆటోల్లో పరిమితికి లోబడే ప్రయాణాకులను తరలించాలని, పరిమితికి మించి తరలిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఏడు ఆటోలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**కట్టంగూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చోటుచేసుకుంది. ఈ మృతికి సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఈనెల 18న మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన పల్లె చంద్రశేఖర్(27) తన మోటార్ సైకల్ పై కట్టంగూర్ వచ్చి తిరిగి తన గ్రామానికి వెల్లుచూ, మాణిక్యలమ్మగూడెం గ్రామ సమీపము లోకి చేరుకునే సరికి, మోటార్ వెనుకనుంచి అనగా విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెల్లుచున్న కారు ఢీకొట్టింది. దీంతో చంద్రశేఖర్ తలకి బలమైన గాయములు తగలగా అతడిని నార్కట్‌పల్లిలోని కిమ్స్ కు తరలించగా పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అక్కడి నుంచి హైద్రాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు మృతుడి తండ్రి పల్లె జానయ్య అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కట్టంగూర్ ఎస్ఐ డి.విజయ్‌కుమార్ తెలిపారు.

## ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

### వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారి అయిలయ్య

**కట్టంగూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త**




వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి నారి అయిల్య పేర్కొన్నారు. మండలకేంద్రంలో జరుగుతున్న 19వ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడ అమలు చేయలేదన్నారు. కేంద్రంలోని మోడి ప్రబుత్వం పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కుల ను చట్టాలను రద్దు చేసి కర్పోరెట్ శక్తులకు ఉపయోగపడే విధానాలను అమలు చేస్తు కార్మిక హక్కుల కాలరాస్తున్నదానిపై పోరాటాలకు సిద్దం కావాలని పిలుపు నిచ్చారు. ఇప్పటి 47చట్టాలను రద్దు చేసి 8గంటల పని విధానాన్ని 12గంటలకు పెంచడం జరిగిందని అందోళన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన వెంకులు, పెంజర్ల సైదులు,దండంపల్లి సరోజా, కంబాల పల్లి అనంద్, కత్తుల లింగస్వామి, చింతపల్లి లూర్ధుమారయ్య, రవి నాయక్, గండమల్లా రాములు, చెరుకు పెద్దులు, అంకేపాక సైదులు, మన్నె బిక్షం, అకుల వెంకట్ రాములు, ఉడుగుండ్ల రాములు, గుడుగుండ్ల రామకృష్ణ. మురారి మోహన్, కక్కిరెని రామస్వామి, దండంపల్లి శ్రీను, జ్వాల రమేశ్, ఇటికాల సురేందర్ పాల్గొనగా, అనంతరం 38మందితో నూతన జిల్లా కమిటీ, 15మందితో ఆఫీస్ బేరర్స్ను జిల్లా అధ్యక్షులుగా బొజ్జ చిన వెంకులు, ప్రధాన కార్యదర్శి నారి అయిలయ్యలను ఏకగ్రీవంగా ప్రతినిధులు ఎన్నుకున్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ మనందరి భాధ్యత

*మునుగోడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు పరిధిలోని కొంపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో బుధవారం గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీని సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు యాదవ్ చైర్మన్‌గా, కన్వీనర్, సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో బాలల హక్కుల పరిరక్షణ మనందరి భాధ్యత అని అన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న బాలలను రక్షించడానికి ఈ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్థాయి బాలల పరిరిక్షణ సభ్యులను సమన్వయం చేస్తూ వారికి తగిన సలహాలు, సూచనలు అందిస్తూ వారి శిక్షణకు తోడ్పాటునందిస్తూ గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మండల స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీ పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. బాలలు బడికి వెళ్లే విధంగా, బాల కార్మికులు లేకుండా చూసుకునే విధంగా గ్రామస్థాయి కమిటీ పనితీరు మెరుగుపడే విధంగా సభ్యులు కృషి చేయాలని తెలిపారు. కొంపల్లి గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, అందుకు



అన్ని శాఖల అధికారులు సహకరాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శైలజ, మోగుదాల శ్యామల, అంగన్‌వాడీ టీచర్లు కలమ్మ, చిన్నమ్మ, సునీత, రాములమ్మ, ఆశా వర్కర్లు బోయపర్తి లక్ష్మి, జీడిమెట్ల ఇంద్రమ్మ, గ్రామ పాలకవర్గం, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

*మర్రిగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని బిజెపి రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో చెన్నకేశవయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భరంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. 20,600, ద్వితీయ బహుమతి రూ. 15116, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 5116 ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు మహేశ్వరం ప్రవీణ్, ఈద సురేష్ తెలిపారు. ఇప్పటి వరకు 20 టీమ్‌లు పాల్గొన్నాయని,



ఎవ్వైనా పాల్గొనదలచుకుంటే 6300756833 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమలో మాల్ మార్కెట్ కమిటీ దంటు జగదీశ్వర్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేశంగౌడ్, దళితబంధు జిల్లా మెంబర్ లఫంగి నర్సింహా, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ బచ్చు రామకృష్ణ, పగడాల యాదయ్య, కొల్కులపల్లి యాదయ్య, వీరమల్ల లోకేష్, రాందాసు రాములు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సోమయ్య మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

నిజామాబాద్ జిల్లా దేవాదాయశాఖ కమిషనర్‌గా పనిచేస్తున్న మండలంలోని ఈదులూరు వాసి తవిడబోయిన సోమయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆయన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా దేవాలయాలకు అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. కాగా మృతదేహాన్ని సొంతగ్రామమైన ఈదులూరుకు తరలించగా బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సోమయ్య దేవాలయాలకు చేసిన కృషిని ఎమ్మెల్యే చిరుమర్తి కొనియాడారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండలఅధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, ఎంపిటిసి తవిడబోయిన భవాణి, నాయకులు



నకిరెకంటి నర్సింహ, గాజుల బుచ్చమ్మ, చిట్యాల రాజిరెడ్డి, అంతటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సూపర్‌వైజర్ సునితకు ఘనంగా వీడ్కోలు సన్మానం

*మాడ్గులపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*



ఉద్యోగస్తులకు బదిలీ అనేది సహజం అయినప్పటికి తాము నిర్వరించిన ఉద్యోగ బాధ్యతలను ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకునేలా పనిచేసి ప్రజల హృదయాల్లో సుస్థిరం స్థానం సంపాదించుకోవాలని పాములపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని మాడ్గులపల్లి మండల సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న సునీత బదిలీకావడంతో బుధవారం మండలంలోని పాములపాడు గ్రామంలో వీడ్కోలు పలికేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సునీతకు పూలమాల వేసి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె స్థానంలో నూతన సూపర్‌వైజర్‌గా బాధ్యతలు చేపట్టిన రజితకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కుర్రి జయమ్మ, లక్ష్మి, యాతం లలితలతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయాలి

*నడిగూడెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. రైతులు కొంత కాలంగా రుణమాఫీకై ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించాలన్నారు. తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించడమే సరిపోతుందన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొంటూ రుణమాఫీ చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి రూ. 3 లక్షలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన మండలలోని గుండ్లపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సింగ్‌భట్ల గ్రామానికి చెందిన లెంకలపల్లి నారాయణ, అతని భార్య లత కుమారుడైన హర్షవర్ధన్(7)కు జ్వరం రావడంతో ద్విచక్రవాహనంపై ఆసుపత్రికి బయలుదేరారు. నర్సింగ్‌భట్ల నుండి నల్లగొండకు వెళ్లే దారిలో గుండ్లపల్లి సమీపంలో వారికి మృత్యు శకటం ఇసుక ట్రాక్టర్ రూపంలో ఎదురైంది. ట్రాక్టర్‌ను తప్పించబోయి బైక్ అదుపుతప్పి రోడ్డుపైన పడిపోయింది. దీంతో బాలుడు హర్షవర్ధన్ తలకు తీవ్ర గాయమైంది. దీంతో బాలుడిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందాడని, త్వరగా వచ్చి ఉంటే బతికేవాడని డాక్టర్లు తెలిపారు. దీంతో ఆలస్యంగా రావడంతోనే బాబు చికిత్స అందక మృతి చెందాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై తల్లిదండ్రుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా కోట్ల సైదయ్య

*నిడమనూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త*



మండలంలోని ముప్పారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా కోట్ల సైదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన సొసైటీ ఎన్నికల్లో చైర్మన్‌తో పాటు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గుండు నరసింహ, ప్రధాన కార్యదర్శిగా మంగినపల్లి మల్లయ్య, డైరెక్టర్లుగా తెల్కపల్లి శంకర్, అన్నబోయిన ఏడుకొండలు, పూస సైదులు, బొమ్మరబోయిన రాకేష్, అన్నిబోయిన వెంకటమ్మ, పూస లక్ష్మమ్మలు ఎన్నికయ్యారు.

## పాములపాడులో గర్భిణీలకు సాముహిక శ్రీమంతాలు

*మాడ్గులపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*



మండలంలోని పాములపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పలువురు గర్భిణీలకు పాములపాడు సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సాముహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు అవసరమైన ఆరోగ్యకరమైన పోషణ ఆహారాన్ని అందించడమే కాకుండా మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర అని కొనియాడారు. పాములపాడు గ్రామంలో కులమతాలకు వర్గ వైషమ్యాలకు తావులేకుండా సాముహిక శ్రీమంతాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కుర్రి జయమ్మ, కుర్రి లక్ష్మి, యాతం లలితలతో పాటు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని సప్త హారతులు

*మేళ్లచెరువు డిసెంబర్ 21 ప్రభాతవార్త*



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా సప్త హారతులు, పల్లకీసేవలు, అఖండ దీపారాధనలు, అభిషేకములు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరి నాధుని లక్ష్మి నర్సింహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనా న్నరు.

# మైనార్టీ సంప్రదాయాలు గౌరవించే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:**

గత పాలకులు, మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూశారని, మైనార్టీ సంప్రదాయాలను గౌరవించే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌లు అన్నారు. బుధవారం హాలియాలోని లక్ష్మినర్సింహాగార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో క్రిస్మస్ కానుకగా క్రిస్టియన్ మైనార్టీ సోదర, సోదరిమనులకు దుస్తులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల పేదలు సంతోషంగా ఒపడుగులు చేసుకోవానల్నదే సీఎం కేసీఆర్ అభిమతం అని క్రిస్మస్; రంజాన్, బతుకమ్మ కానుకలు ఇచ్చే ఏకైక ప్రభుత్వం తెలంగా అన్నారు. మైనార్టీలను అభివృద్ధిలోకి తీసుకురావడంతో పాటు సంప్రదాయాలను గౌరవిస్తున్నామన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్‌పీటీసీలు అబ్బిడి కృష్ణారెడ్డి, సూర్యాబాషానాయక్, నందికొండ రామేశ్వరీ, ధనావత్ భారతిభాస్కర్‌నాయక్, భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, బొల్లం



జయమ్మ, మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, కెవీ రామారావు, పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్లు, ఎంపీడీవోలలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, క్రిస్టియన్ మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:**



జాతీయ స్థాయిలో శ్రీనివాస రామానుజన్ పౌండేషన్ వారు నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో శ్రీవిద్యాలయ పాఠశాలకు చెందిన విద్యార్థులు సీహెచ్ లిఖిత 7వ తరగతి, కె.సింధూ 6వ తరగతి, కె.శ్రీనిధి 5వ తరగతి, ఎం. సూర్యతేజ 4వ తరగతిలు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జాతీయ సాంకేతిక విద్యా సంస్థ డైరెక్టర్ ప్రొపెసర్ ఎన్‌వీ రమణరావు చేతుల మీదుగా బహుమతులను , , జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అర్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# విద్యార్థులు కథల పుస్తకాలను చదవాలి

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:**

విద్యార్థులు కతల పుస్తకాలను చదవడం ద్వారా విద్యపై అసక్తి పెరగడమే కాకుండా తొలిమెట్టు కార్యక్రమం ద్వారా అశించిన చదవడం, రాయడం, విషయ అవగాహన సామార్థ్యాలు విద్యార్థుల్లో పెంపొందుతాయని తొలిమెట్టు నోడల్ అధికారి చినపాక వెంకటేశం అన్నారు. బుధవారం ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా అఉముల ప్రాథమిక పాఠశాలను అయన సందర్శించారు. ఈసందర్భంగా తరగతి గది బోధనను ప్రత్యక్షంగా పరిశీలించి వార్షిక యూనిట్, పిరియడ్ ప్లాన్‌తో పాటు అనుముల పాఠశాలలో కృత్యాధారంగా బోధించడం, మధ్యాహ్నా భోజనం నిర్వహణ, పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి తొలిమెట్టు విజయవంతం చేయడానికి పలు సూచనలు



చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రుడునాయక్, ఉపాధ్యాయులు లోక్యనాథ్, నిమ్మల నిర్మలాదేవి, మన్నెం వెంకటేశ్వర్లు, మంచికంటి మధుసూదన్, కంచర్ల రజిత, మన్నెం సౌజన్య పాల్గొన్నారు.

# పలు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**నల్లగొండఅర్బన్,21డిసెంబర్,ప్రభాతవార్త :**

నల్లగొండ మండలంలోని వివిద కారణాలతో మరణించిన పలువురి వ్యక్తులకుటుంబ సభ్యులను టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్‌చైర్మన్ పిల్లి రామారాజు యాదవ్ పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. నల్లగొండ మండలంలోని ఖాజి రామారం గ్రామానికి చెందిన నకిరేకంటి చిన లింగమ్మ అనారోగ్యంతో మరణింగా పిల్లి రామరాజు యాదవ్ కటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షబ్బీర్ ఉమాశంకర్, యాదయ్య, హరిబాబు, రాజేష్, నవీన్, సుమంత్, వంశి సాగర్; వెంకట్, నరేష్; లింగస్వామి, వరుణ్ తదితరుల పాల్గొన్నారు. అదేవిందంగా నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన గాదెపాకప్రశాంతి అనారోగ్యంతో మరింణించగా టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ ,చైర్మన్ పిల్లి రామారాజు యాదవ్ ప్రశాంతి నివాసం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతన ఉపేందర్ యాదవ్, గాదెపాక పవన్, నారాయణ, కపిల్‌శివాజి, దాసరి రవి , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమెదింపజేయాలి

**ఫోటో:2 ఆర్‌డివో కార్యాలయంముందు ఎంఎస్సీ ధర్నా**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేవిషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఎంఎస్సీ నల్లగొండ నియోజకవర్గ ఇంన్చార్జ్ బకరంశ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణసాధనకోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 28సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటంలో గత ప్రభుత్వాలు మాదిగల ఓట్లను ఓటు బ్యాంకులుగా చేసుకుని గద్దెనెక్కి మాదిగలను మోసం చేస్తూనే ఉన్నారని , నేడు బిజెపి ప్రభుత్వం కడూఆ అదేరీతిలో వ్యవహరిస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని గతంలో ఎన్నో సందర్భాలలో హామిలు ఇచ్చారని, ఇప్పటికికూడా ఇస్తూనే ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం మాదిగల మీద చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని లేనిఎడల బిజెపితో తాడోపేడో తేల్చుకోవడానికి మాదిగ, మాదిగ ఉపకులాలు సిద్ధం కావాలని, ఈ నుల 22న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగబోయే మహాదీక్ష, 23,కలెక్టర్ కార్యాలయం



ముటడి విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాద్యక్షులు పెరిక శ్రీనివాసులు, ఎమ్మార్పిఎస్ మహిళా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, ఎమ్మెర్సీ మండల ఇన్చార్జ్ బొజ్జ దేవయ్య, దుబ్బ సత్యనారాయణ, నారపాక శేషగిరి ,పగిల్ల శంకర్, నిరసనగండ్ల విజయ్, చందుపట్ల పరమేష్, బీపంగి యాదయ్య, బీపంగి అర్జున్, కత్తుల శ్రీకాంత్, బొజ్జ కృష్ణ, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం సేవలు అభినందనీయం

**తిప్పర్తి,21డిసెంబర్,ప్రభాతవార్త:**

తిప్పర్తి సహకార కోఆపరేటివ్ సిబ్బంది సేవలు అభినందనీయం అని కోఆపరేటివ్‌బ్యాంకు జిల్లా అధికారి వై. రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని సీఇవో మదన్‌మోహన్‌తో కలిసి సహకార సొసైటీలో కంప్యూటర్ నిర్వహణను పరిశీలించి పలు సూచనలు చేశారు. సంఘం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి మాట్లాడుతూ తిప్పర్తి సహకార సంఘం కంప్యూటర్ రుణ నిర్వహాలో ముందు ఉన్నందుకు రైతులకు అన్నివిదాలఎప్పటికప్పుడు సేవలు అందించినందుకు సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేస్తారని అన్నారు. అనంతరం సహకార సిబ్బంది జిల్లా అధికారులను, డిసిసిబి డైరెక్టర్‌పాశం సంపత్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ సహకార బ్యాంకు మేనేజర్ సింగం రాజు, ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ రాజశేఖర్‌రెడ్డి, సిఇవో భిక్షమయ్య, కంచర్ల అవినాష్‌రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతపరమైన ఆహారాన్ని అందించాలి

**నల్లగొండటౌన్,21డిసెంబర్,ప్రభాతవార్త:**

వినోగదారులకు నాణ్యతపరమైన ఆహారం అంది ంచి, వినియోగదారుల మన్ననలను పొందాలని కనగల్ మాజి జడ్‌పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, తిప్పర్తి మాజి జెడ్‌పిటిసి కాంగ్రెస్ నాయకులు అన్నారు. నర్సింగ్ మురళి సుమధుర బార్ అండ్ రెస్టారెంట్‌ను పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులోని అయ్యప్పగుడి ఎదురుగా బుధవారం వారు ప్రారంభించి, ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్‌లు పున్న గణేష్, మారగోని భవాని గణేష్, రవికుమార్, నర్సింగ్ నారాయణగౌడ్, బెజవాడ రమణ, శ్రీహరి, జెఎం.గౌడ్, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి జాతీయ కమిటి సభ్యులుగా పల్లా దేవేందర్‌రెడ్డి

**నల్లగొండఅర్బన్, 21,డిసెంబర్,ప్రభాతవార్త:**



డిసెంబర్ 16నుండి 20 వరకుకేరళ రాష్ట్రంలోని ఆల్లపూజలో జరిగిన ఏఐటియుసి జాతీయ మహసభలో జాతీయ కమిటిసభ్యులుగా నల్లగొండ జిల్లాకు చెందిన పల్లా దేవేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ఉధ్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేరళలో జరిగిన 42వ జాతీయ మహాసభలో జాతీయ కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు.

# డబుల్‌బెడ్‌రూం ఇండ్లకై గ్రామసభ

**భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జిబ్లక్‌పల్లి గ్రామంలో రాష్ట్రమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తి అయినందున గతంలో దరఖాస్తు చేస్తుకున్న అభ్యర్థులను ప్రభుత్వ నియమనిబందనల ప్రకారం లబ్దిదారుల విచారణ పూర్తి అయిందని మండల తహశీల్దార్ వీరాబాయి అన్నారు. ఈ సందర్భంగా నేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని, గ్రామ ప్రజలు, అధికారులు గ్రామ సభకు హాజరు కావాలని తెలిపారు.

# జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన మండల వాసి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగాపురం ప్రవీణ్‌కుమార్ జతీయ స్థాయి సబ్ జూనియర్ త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 24 నుండి 30వ తేదీ వరకు ఝార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలో జరగనున్న పోటీలకు ఆయన తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇటీవల హైద్రాబాద్‌లోని నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ప్రవీణ్‌కుమార్ ప్రయాణ ఖర్చుల నిమిత్తం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ. 10 వేలను ట్రస్టు సభ్యులు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల



నాగరాజుగౌడ్, వార్డు సభ్యులు దోటి భిక్షం, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాపురం రాము, సాగర్ల లింగయ్య, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక ్కరు కృషి చేయాలని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో బుధవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భవగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, కన్వీనర్లుగా అంగన్‌వాడీ టీచర్లు సుజాత, గీతతో పాటు మరో 14 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం సర్పంచ్ బాలల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన గోడప్రతుల, కరదీపికలను ఆవిష్కరించి మాట్లాడారు. బాలల హక్కులు, లింగవివక్షత, బాల్య వివాహాలు అరికట్టడం, భ్రూణ హత్యలు, లైంగిక వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌతమ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బుగ్గోజు రామలింగాచారి, ఆశా



కార్యకర్తలు అండాలు, సాయివాణి, మమత, గ్రామస్తులు, నాయకులు బుంగపట్ల తిమ్మయ్య, మోర స్వామి, లక్ష్మి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి :

## ఎమ్మార్పీఎస్ నేత సుక్క

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె దీక్షలు బుధవారం నాటికి 8వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర కార్యదర్శి సుక్క సుదర్శన్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదిర్శ పగిళ్ల మోహన్‌రెడ్డి, టంగుటూరి రాములు, ఏఐటియుసి జిల్లా




ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు దొనకొండ సురేందర్ తదితరులున్నారు.

# ఎన్నికల హామీలను అమలు పర్చాలి



*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

గత ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి పేద ప్రజలకు అండగా ఉండాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ ఇండ్లను అందించాలని, రేషన్ కార్డులు లేని వారికి కార్డులు జారీ చేయాలని, సొంత ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5 లక్షల నగదును అందించాలని, ధరణి పోర్టర్‌ను సవరించి పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాలయ్య, పగిళ్ల మోహన్‌రెడ్డి, టంగుటూరి రాములు, అంజయ్య, ఆర్.అంజయ్య, వెంకటేశం, నర్సింహా, బద్దుల సుధాకర్ యాదవ్, బుచ్చయ్య, యాదయ్య, భిక్షపతి తదితరులున్నారు.

# పాలకులు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలంటూ సిపిఐ ధర్నా

*గరిడేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త*



పార్లమెంట్, అసెంబ్లీ ఎ న్ని క లలో ప్రజలకు అనేక వా గ్ధానాలు చేసి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు అ వ ు తు న్నా ఇప్పటి వరకు ఏ వాగ్ధానం నెరవేర్చలేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల ఎ ంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సిపిఐ మండల కమిటి ఆధ్వర్యంలో తహసిల్దార్ కారా ్యలయం ఎదుట ధర్నా చేసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర ్భంగా మాట్లాడుతూ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులు లేకుండా చేస్తామని అధికారంలోకి వచ్చి ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తీసివేసి నిరుద్యోగులను పెంచాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాసమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సిపిఐమండల కార్యవర్గసభ్యు లు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, చేప వెంకన్న, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు,ప్రతానిసైదులు, బొందయ్య, షేక్ నబిసాహెబ్, నందిపాటి కాశయ్య, లింగరాజు, కోటయ్య, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల రక్షణ

# ప్రతి ఒక్కరి భాధ్యత



*చిట్యాల రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

బాలల హక్కులు, వారి రక్షణ ప్రతి ఒక్కరి భాధ్యతగా మారాలని సర్పంచ్ అంతటి వెంకటేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని పేరేపల్లి గ్రామంలో బుధవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై బాలల హక్కుల పరిరక్షణకు రూపొందించిన గోడప్రతులు, కరదీపికలను ఆవిష్కరించి మాట్లాడారు. బాలల హక్కులు, లింగవివక్షత, బాల్య వివాహాలు అరికట్టడం, షీ టీమ్, బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, బాలికలపై లైంగిక వేధింపులు జరిగితే ఫిర్యాధు చేయాలని మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మౌనిక, అంగన్‌వాడీ టీచర్ అంతటి పద్మ, ప్రధానోపాధ్యాయురాలు సులోచన, వార్డు సభ్యులు అంతటి అంజయ్య, యాదమ్మ, స్వాతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప

# భక్తులకు నిత్య అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*



శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం బోరెం వెంకట్‌రెడ్డి–కరుణ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్యాల ప్రబాకర్‌రెడ్డి, పెద్దగోని రమేష్, మెండె మల్లేశం, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, మలిగె శ్రీను, జెల్లా మురళి, సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బత్తుల స్వామి, బండమీది మల్లేశం, కందుల వెంకటేశం, శివ, అఖిల్, సుక్క సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, ఆలె నాగరాజు, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.

## శివభక్త మార్కండేయ స్వామి

# ఆలయ నూతన కమిటీ



*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయ నూతన కమిటీని బుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షునిగా గోశిక నర్సింహాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా గంజి వెంకటేశం, బడుగు సుజాత, ప్రధాన కార్యదర్శిగా గోశిక బావణారుషి, సహాయ కార్యదర్శిగా వనం హరిక్రిష్ణ, కోశాధికారిగా సుంచు రాజు, సాంస్కృతిక కార్యదర్శిగా గోశిక పూర్ణచందర్, కార్యవర్గ సభ్యులుగా పాపని రామకృష్ణ, రుద్ర యాదగిరి, అప్పం జనార్ధన్, మహిళా సభ్యులుగా నోముల లతలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల భిక్షపతి, బడుగు మాణిక్యం, చిక్క నర్సింహా3, బడుగు శ్రీరాములు, గోశిక విఠలేశ్వర్, గుర్రం పాండురంగం, బడుగు అంజయ్య, బడుగు ప్రకాష్, గోశిక వినయ్‌కుమార్, గోశిక ధనుంజయ్య, గోశిక నరసింహా, బడుగు నర్సింహా, గోలి శ్రీను, గోశిక భాస్కర్ తదితరులున్నారు.

# టియుడబ్ల్యుజె(143) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*

ఈనెల 26న యాదగిరిగుట్టలో జరగనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా టియుడబ్ల్యుజె 143 జర్నలిస్ట్ యూనియన్ మహాసభను విజయవంతం చేయాలని యూనియన్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య, ప్రదాన కార్యదర్శి హరికిషన్‌లు పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్‌రెడ్డి అద్యక్షతన జరిగిన యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడారు. యాదగిరిగుట్టలో జరగనున్న మహాసభ విజయవంతానికి సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. త్వరలో జిల్లా, నియోజకవర్గ కమిటీల నియామకాలను పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి వారికి ఇండ్ల ప్లాట్లు మంజూరు చేసే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ జర్నలిస్టులు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కామళ్ల క్రాంతికుమార్, దుగ్గి ఉషశ్రీ, పండ్ల నాగరాజు, భోజనపల్లి నాగేశ్వరరావు, నక్క నరేష్, వట్టికూటి మహేష్, అజార్, నాగప్రవీణ్, తండు వెంకన్న, సాముల వెంకటరెడ్డి, అశోక్ , శివ, నాగరాజు, వస్కుల జయరాజు, తండు నరేష్, వెంకటేష్, రవి, హిందుజ, పలువురు పాల్గొన్నారు.



# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



ప్రాదమిక వ్యవసాయ సహకార సంఘంలో పని చేస్తున్న ఉద్యోగులకు నూతన ఏకరీతి హెచ్‌ఆర్ పాలసీ కోసం ప్రభుత్వపరంగా జివో.నెం.44 ఆమోదం తెలిపినందున బుధవారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి హుజూర్‌నగర్ బ్రాంచ్ పరిధిలోని సహకార సంఘ ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ సహకార సంఘ ఉద్యోగులు ఎప్పటినుండో ఎదురు చూస్తున్న జివో.నెం.44 అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి జివో.నెం.44 అమలుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, అన్ని సంఘాల సీఈవోలు, నరేందర్‌రెడ్డి, లింగయ్య, జనార్ధన్, రమేష్, సైదులు, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, స్టాఫ్, అసిస్టెంట్లు, కొండారెడ్డి, వీరయ్య, విజయ్, శ్రీను,చారి, నర్సింహారెడ్డి, సబ్‌స్టాప్ రవి పాల్గొన్నారు.

# కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*

కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక హైస్కూల్‌లో రూ.కోటి 10లక్షల వ్యయంతో నిర్మించిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ అత్యంత నాణ్యమైన విద్య ఇపుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలలోనే అందుతుందన్నారు. ఉత్తీర్ణ శాతంలో కూడా అద్భుతమైన ప్రగతి కనిపిస్తుందని అన్నారు. నాణ్యమైన విద్యను విద్యార్థులకు బోధించడం జరుగుతుందన్నారు. సైన్స్ ప్రయోగశాలలో కావలసిన పరికరాలను జడ్‌పిటిసి నిధుల ద్వారా రూ.10లక్షలతో అందించడం జరిగిందన్నారు. మెనూ ప్రకారం వంటలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.



# వ్యవసాయ క్షేత్రం సందర్శించిన లిటిల్‌ప్లవర్ విద్యార్థులు



*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 21 ప్రభాతవార్త*

విద్యార్థి దశ నుండే శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని గడ్డిపల్లి వ్యవసాయ క్షేత్రం సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త లవకుమార్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్‌ప్లవర్ హైస్కూల్‌లో 8,9 తరగతుల విద్యార్థులు కృషివిజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులు వ్యవసాయం పద్ధతులు భూసార పరీక్ష విధానం తదితర శాస్త్రీయ పద్ధతులు తెలుసుకున్నారు. రసాయన ఎరువుల వల్ల కలిగే దుష్ప్రభావాలు, సేంద్రి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజన్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికలు వాగ్దానాలు అమలు చేయాలి

*మట్టంపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన పలు వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మట్టంపల్లి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. తహసిల్దార్ సాయగౌడ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడుతూ కెసిఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మండలంలోని అన్ని గ్రామాలలో డబల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరికి పెన్షన్ ఇవ్వాలని, 540 సర్వేనెంబర్‌లో గిరిజనుల భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని, పారిశ్రామిక కేంద్రమైన మట్టంపల్లి మండలకేంద్రంలో ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, దాశరధి రామకృష్ణ, వల్లపుదాసు రామయ్య, సన్నెగుండ్ల జాను,అనిల్ సైదా, షేక్ సాందు, అలీబాబా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# బాలల పరిరక్షణ అందరి బాధ్యత ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 21 ప్రభాతవార్త*



బాలల పరిరక్షణ అందరి బాధ్యత అని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన బాలల హక్కుల పరిరక్షణ సంక్షేమం కోసం ముద్రించిన పోస్టర్లను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమతతో కలిసి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలల పరిరక్షణ కోసం బాల్యవివాహాలు, దత్తత, ఫోక్సో చట్టాలు అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వం ముద్రించిన పోస్టర్ల ద్వారా ప్రజలు చైతన్యం పెంచుకొని వారి హక్కులు కాపాడాలని కోరారు. గ్రామస్థాయిలో బాలల పరిరక్షణ అభివృద్ధి వ్యవస్థను పట్టిష్టపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, రాధిక,పద్మ, మాధవి, లీలాకుమారి, జ్యోతి, నదీమాబేగం, సునీల

# రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

## -జిల్లా వ్యవసాయాధికారిణి సుచరిత

*మిర్యాలగూడ రూరల్,డిసెంబర్ 21 ప్రభాతవార్త*

రైతులు పంటల వివరాలను తప్పని సరిగా అన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి సుచరిత అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం ఐలాపురంలో పంటలను అమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అమె మాట్లాడుతూ యాసంగిలో సాగు చేస్తున్నటువంటి పంట వివరాలను తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. రైతులు పంటల మార్పిడిలో భాగంగా కూరగాయాలు, అకుకూరలు పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలన్నారు. పిఎం కిసాన్ లబ్ధిదారులు తప్పని సరిగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. అదే విధంగా పంట సాగులో డిఎపి కాంప్లెక్స్ ఎరువుల వాడంతో భూములో్లో భూస్వర నిల్వలు పెరిగిపోతున్నందున ఎరువుల వాడాకాన్ని తగ్గించాలన్నారు. రైతులు వ్యవసాయ భూముల్లో భాస్వరం నిల్లలను తగ్గించాలన్నారు. ఎరమాద వెంకట్‌రెడ్డి పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. రైతులు ఎరువులు, క్రిమిసంహారక మందులను తగ్గించి సేంద్రియ వ్యవసాయ వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి క్రీర్తి, మండల వ్యవసాయాధికారి బి.కళ్యాణ్‌చక్రవర్తి, విస్తరణాధికారి అజ్మీరా సైదులు, సర్పంచ్ భానోతు కాంతమ్మసైదానాయక్, రైతుబంధుసమితి సభ్యులు నానునాయక్, రైతులు వెంకన్న, రూప్లా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సద్వినియోగం చేసుకోవాలి

## -మండల పరిషత్‌లో రికార్డుల తనిఖీ: జెడ్‌పి సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి



*మిర్యాలగూడ రూరల్,డిసెంబర్ 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల పరిషత్ రికార్డులను బుధవారం జడ్‌పి సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మండల పరిషత్‌కు విచ్చేసిన అయన 2017 నుండి 2022 వరకు పలు రకాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల వ్యాప్తంగా పల్లె ప్రగతి నర్సరీల నిర్వహణ ఇతర మండల అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు-మనబడి స్కీమ్ కింద 517 బడులను పునరుద్ధరింప చేయనున్నామన్నారు. క్రీడా ప్రాంగణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. జడ్‌పిటిసిలకు రూ.5లక్షలు మంజూరయ్యాయన్నారు. పశువైద్య కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మించుకునే స్కీమ్‌ను వర్తింప చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రం ప్రకటించే అవార్డుల నిమిత్తం గ్రామాల డేటాను సంబంధిత వెబ్‌సైట్‌ల్లో అప్‌లోడ్ చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయన వెంట ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్‌లున్నారు.

## క్రిస్మస్ కానులు పంపిణీ: ఎమ్మెల్యే



*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

డిసెంబర్ 25 క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పేద క్రైస్తవులకు తెలంగాణ ప్రభుత్వం అందించిన కొత్త దుస్తులను బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పంపిణీ చేశారు.పట్టణంలోని ఆర్‌సిగార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాల వారిని గౌరవిస్తూ ప్రభుత్వపరంగా పండుగలు నిర్వహిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా విష్ణు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, నాయకులు బాసాని గిరి, పెద్ది శ్రీనివాస్, పత్తిపాటి నవాబ్, మండలపార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, తహశీల్దార్ అనిల్‌కుమార్, అన్నెపర్తి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

*త్రిపురారం,డిసెంబర్ 21 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో పార్టీ ముఖ్యకార్తల సమావేశంలో అయన మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సారధ్యంలో కుందూరు జానారెడ్డి అధ్వర్యంలో పార్టీని సంస్థాగతంగా పటిష్టపర్చేందుకు ఈనెల 24 నుండి 28 వరకు గ్రామకమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు అయన తెలిపారు. 24న పెద్దదేవులపల్లి, బాబుసాయిపేట, కంపాలపల్లి కామారెడ్డిగూడెం, కొణతాలపల్లి, కంపసాగర్, 25న దుగ్గేపల్లి, అన్నారం, బెజ్జికల్, మర్రిగూడెం, చెన్నాయిపాలెం, వస్రాంతండా, 26న కాపువారిగూడెం, పల్గుతండా, లచ్యాతండా, కుంకుడుచెట్టుతండా, రాగడప, మాటూరు, 27న బడాయిగడ్డ, డొంకతండా, రూప్లాతండా, అప్పలమ్మగూడెం, బొర్రాయిపాలెం, రాజేంద్రనగర్, 28న సత్యంపాడ్‌తండా, అల్వాలపాడ్, అంజనపల్లి, నీలాయిగూడెం, సత్యనారాయణపురం, త్రిపురారం గ్రామాల్లో పార్టీ గ్రామశాఖలతో పాటు అనుబంధసంఘాల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయన వెంట బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి భారతి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, అనుముల వెంకట్‌రెడ్డి , జానయ్యలున్నారు.

# దళితబంధుపై కాంగ్రెస్ వార్డు వార్డు దండోరా



*భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దళితబంధు హామిని సంక్రాంతి పండుగ వరకు పట్టణ దళిత యువకులకు అందజేయాలని టిపిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 35 వార్డుల్లో అర్హత కలిగిన ప్రతీ వార్డులో 25 చొప్పున పేద, దళిత యువకులకు దళితబంధు మంజూరు చేయాలని బుధవారం 8వ వార్డు సీతానగర్‌లో సమావేశం నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన దళితబంధు పథకాన్ని అర్హత కలిగిన ప్రతీ దళిత యువకునికి ఇవ్వాలని దళితబంధుతో పాటు గతంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం సంక్రమించే అట్టడుగు దళిత వర్గాలకు మేలు చేసే పథకాలన్నీ ఎస్సి కార్పోరేషన్, డిక్కి, లీడ్ క్యాప్, సబ్‌ప్లాన్ వంటి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే దళితబంధు ఇవ్వాలని ప్రభుత్వం దళితబంధు దళిత ప్రజలను, యువకులను, మహిళలను మోసం చేయడం కోసమే ఈ పథకం తీసుకువచ్చారని అన్నారు. ఈ పథకం ద్వారా ఏ ఒక్క దళితుడు దనవంతుడు అయ్యే సహకారం ఎక్కడా లేకుండా ఉందని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను దనవంతులను చేయడం కోసమే తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పునరాలోచించి వార్డుకు 25 చొప్పున దళితబంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నర్సింహ, జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ కన్వీనర్ దాసరి మధు, సిర్పంగ నాగరాజు, గోపె జమ్మయ్య, అంజనేయులు, శివ, బాస్కర్, రేణుక, లక్ష్మమ్మ, అనిత, సోని, విజయలక్ష్మి, సునిత, లక్ష్మమ్మ, ప్రవలిక, నర్సమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై హత్యాయత్నం

*అడ్డగూడూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో చిత్తలూరి సోమనర్సయ్య, ఖమ్మంపాటి రాజాలు ఇరువురి భూ వివాదంలో చిత్తలూరి నర్సయ్యపై ఖమ్మంపాటి రాజాలు గొడ్డలితో దాడిచేయగా తీవ్ర గాయాలు అవ్వడంతో చిత్తలూరి సోమనర్సయ్య ఫిర్యాదు మేరకు అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్‌లో రాజాలుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై జి.ఉదయ్‌కిరణ్ తెలిపారు.

## మాజీ సర్పంచ్ మృతికి పలువురు సంతాపం

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 21 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ మేడ ప్రతాప్‌రెడ్డి(84) బుధవారం మృతి చెందాడు. అయన పార్థివదేహాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి , తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్, నాయకులు చిట్టిబాబునాయక్, రంగారెడ్డి , మట్టపల్లి సైదులుయాదవ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషిఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్,డిసెంబర్ 21 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార్మిక కుటుంబాల అర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాదాగ్రిపల్లిలో గల పందిర్లపల్లి చెరువులో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం నుండి వర్తించే అన్ని రాయితీలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చేపల వృత్తిపై అధారపడి జీవించే వారితో పాటు ఇతర కుల వృత్తిదారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, జిల్లా కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, కౌన్సిలర్ అలివేలుబాసానిగిరి, బంటు రమేష్, సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, యాదవ సంఘం డివిజన్ బాధ్యులు ఎర్రయ్యయాదవ్, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, లక్ష్మినారాయణ, పత్తిపాటి నవాబ్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 23వ రోజుకు చేరుకున్న ముంపు బాధితుల దీక్షలు

*భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*



బస్వాపురం ప్రాజెక్టు కట్టపై ముంపుకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులు చేపట్టిన ధర్నా బుధవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఇన్ని రోజులోనా ప్రభుత్వం స్పందించకపోవడంతో గ్రామ ప్రజల ఆద్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే శవయాత్రలు చేసి భూములకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి వర్తింపజేయాలని, నూతన గ్రామం ఏర్పాటు చేయాలని నష్టపోయిన భూ రైతులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వల్దాస్ రాజ్ కాళభైరవ, మాజి ఎంపిటిసి జిన్నా మల్లేవ్, రావుల శ్రీనివాస్, పిన్నం నారాయణ, జిన్న కృష్ణ, ఉడుత మణికంఠ, పిన్నం గణేష్, రాజు, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన కూలీ రేట్లను విడదల చేయాలి

*భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

హమాలీ కార్మికుల నిరవదిక సమ్మెలో పెంచిన కూలీ రేట్ల జివోను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బొలగాని సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై డిపోల వద్ద గత 8 రోజులుగా నిరవదిక సమ్మె జరుగుతున్న సందర్భంగా భువనగిరి సివిల్ సప్లై కార్మికులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలి పెంపు, ఇతర అంశాలపై అంగీకరించిన జీఓ జారీ చేయకుండా ప్రభుత్వ యజమానులు మొండివైఖరి అనుసరిస్తుండడం సబబు కాదన్నారు. హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె చేయాల్సిందే అన్నారు. హమాలీ ఎగుమతి, దిగుమతి కాలపరిమితి 2021 డిసెంబర్‌లో ముగిసినా ఇప్పటివరకు హమాలీ రేట్లు పెంచకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐతో పాటు బీమా సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం, పనిచేసేటట్లు విశ్రాంత్రి గదులు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమ్మెలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షురాలు సోమన సభిత, కార్యవర్గ సభ్యులు పుట్ట రమేష్, కార్మికులు చొప్పరి సత్తయ్య, పిన్నం జగన్, మామిండ్ల సత్యనారాయణ, గణేష్, రాజు, శ్రీను, చంద్రయ్య, శాంతమ్మ, శోభ, అంజమ్మ, శారదమ్మ పాల్గొన్నారు.



## దివీస్ ల్యాబరేటరీస్‌లో మాక్ ఎక్సర్సైజ్ అవగాహన

*భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

ఈ నెల 22వ గురువారం ఉదయం 10 గంటలకు చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం దివీస్ ల్యాబరేటరీస్‌లో జాతీయ విపత్తు దళం ఎన్‌డిఆర్‌ఎఫ్ నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్ అవగాహన కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ హాజరుకావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, ఇంచార్జ్ జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, హైదరాబాద్ 10వ బెటాలియన్ జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఎన్‌డిఆర్‌ఎఫ్, అసిస్టెంట్ కమీషనర్ దామోదర్‌సింగ్, భువనగిరి ఏసిపి ఎస్.వెంకట్‌రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ఏ.అశోక్‌లతో గురువారం నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్ అవగాహన కార్యక్రమంపై సమీక్షించారు. సంబందిత అధికారులందరూ అవగాహన కార్యక్రమానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూరిండెంట్ గిరిధర్, మున్సిపల్ కమీషనర్‌లు నాగిరెడ్డి, బాస్కర్‌రెడ్డి, శ్రావన్‌కుమార్‌రెడ్డి, జిల్లా పౌర సంబందాల అధికారి పి.వెంకటేశ్వర్‌రావు, జిల్లా పరిశ్రమల శాఖ ఇండస్ట్రీయల్ ప్రమోషన్ ఆఫీసర్ ఎస్.విజయ్‌కుమార్, జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ నర్సింహరావు, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది రవి పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*



పట్టణంలోని 20వ వార్డులో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలకు కౌన్సిలర్ పచ్చాల హేమలత జగన్‌మోహన్ రూ.5000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కాగా ఇటీవల కుబ్రాబి మరియు షేక్ అబ్దుల్ రహీం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి కోఆప్షన్ సభ్యులు, మాజి షాదిఖాన చైర్మన్ సయ్యద్ ముల్తానిషా ముత్తు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరుణ్, షరీఫ్, తాడూరి రాజశేఖర్, మహ్మద్ ఉబేద్, జియా, సద్దామ్, సలీంబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని అభివృద్ధిపర్చాలి

*భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*



రాయగిరిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయ కోనేరు పరిసర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, యాదాద్రి ధివ్య క్షేత్రాన్ని సందర్శించే యాత్రికులను ఆకర్శించేలా చూడదగిన ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డిని ఆదేశించారు. బుధవారం ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డితో కలిసి రాయగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయ పరిసరాలను, కోనేరును పరిశీలించారు. కోనేరు పరిసరాలు శుభ్రపరిచి పూల మొక్కలతో అందమైన పార్కు ఏర్పాటు చేయాలని, స్నానపు గదులు, టాయిలెట్స్, పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, రానున్న సంక్రాంతి వరకు పనులు పూర్తిచేయాలని సూచించారు.

## విద్యావ్యవస్థను నాశనం చేసిన కేసిఆర్



*భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

ప్రభుత్వ విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వనాశనం చేవారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహార్ పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్వంత నియోజకవర్గం సరూర్‌నగర్‌లో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్న అమ్మాయిలు మీడియా ముందుకు వచ్చి వారి ఇబ్బందులు చెప్పుకోవడం బాధాకరమన్నారు. మొత్తం కళాశాలలో ఒక్కటే టాయిలెట్ ఉండడం వల్ల నీళ్ల తాగితే మూత్రం వస్తుందని నీళ్ల కూడా తాగడం లేదని, అమ్మాయిలకు ప్రకృతిపరంగా ప్రతీనెల ఉండే సమస్యతో ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు గోలీలు వాడుతున్నామని స్వయంగా చెప్పడం సర్వసమాజం సిగ్గుతో తలగించుకునే విషయమన్నారు. విద్యాశాఖమంత్రి ఒక మహిళా అయి ఉండి కూడా అమ్మాయి బాద తీర్చలేకుంటే ఆమె ఉంటే ఎంత, లేకుంటే ఎంతా అన్నారు. కెసిఆర్ బంగారు తెలంగాణ అని చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులురాలు కరణం పద్మ, పట్టణ అధ్యక్షులు సాయి నివాస్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు వాహెద్, యూత్ కార్యదర్శి రాఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

*బీబీనగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

కొండమడుగు పరిదిలో ప్రభుత్వ నిబందనలను ఉల్లంగించి యదేచ్ఛగా నడుస్తున్న రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామ కాలుష్య నిర్మూలణ సమితి ఆద్వర్యంలో బుధవారం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలోని ఆస్టర్ ఇండస్ట్రి, అంజతా కెమికల్ పరిశ్రమలు గ్రామంలో భూగర్భ జలాలతో పాటు వాయు కాలుష్యం వదలడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో పొల్యూషన్ అదికారులు రసాయన పరిశ్రమలను సందర్శించి మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేసినా ఉత్తర్వులను బేకాతరు చేస్తూ యదేచ్ఛగా పరిశ్రమలను కొనసాగిస్తున్నట్లు వారు ఆరోపించారు. పొల్యూషన్ అధికారులు ఇచ్చిన గడువు ముగిసినా యాజమాన్యాలు ప్రభుత్వ నిబందనలు ఇల్లంగించి గుట్టుచప్పుడుకాకుండా లోలోపల ఉత్పత్తులు కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. పరిశ్రమలకు కూతవేటు దూరంలోగల ఎయిమ్స్ ఆస్పత్రికి భవిష్యత్‌లో జలకాలుష్యం, వాయు కాలుష్యం ముప్పు పొంచి ఉన్నదని అధికారులు, ప్రభుత్వం పరిస్థితిని గమణించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు బాస్కర్ గౌడ్, బాషబోయిన పెంటయ్య, కడెం సాయిలు, కాడిగల్ల కిష్టయ్య, దేశం ముత్యాలు, కనకబోయిన గోపాల్, ఊటికొండ రాజు, శ్రీనివాస్, శ్రీరాములు, బాల్‌రాజు, బాలకృష్ణ, స్వామి తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

*భువనగిరి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*



అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, పన్ను వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి మున్సిపల్ కమీషనర్‌లను ఆదేశించారు. బుధవారం తన చాంబర్‌లో మున్సిపల్ కమీషనర్‌లతో సమావేశమై మున్సిపాలిటీల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, పన్ను వసూళ్లను సమీక్షించారు. పట్టణప్రగతి, వైకుంఠదామాలు, సమీకృత మార్కెట్ భవనాలు, డంపింగ్ యార్డులు, అమృత్ 2.0 కింద వాటర్ ట్యాక్స్, ఫీడర్ చానల్స్, మిషన్ భగీరథ అంతర్గత పనులు, సిసి రోడ్లు, పార్కుల అభివృద్ధి, హరితహారం తదితర పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తిపన్ను, ప్రకటనల ఫీజులు, ట్రేడ్ లైసెన్స్, నీటి పన్నులపై దృష్టిసారించి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, బాస్కర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి జాతీయ సభ్యులుగా ఇమ్రాన్

*భువనగిరి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*




ఏఐటియుసి జాతీయ సభ్యులుగా ఎండి.ఇమ్రాన్‌ను ఏఐటియుసి 42వ జాతీయ మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 16 నుండి 20 వరకు కేరళా రాష్ట్రంలో అల్లపూజ జిల్లా కేంద్రంలో జరిగిన 42వ జాతీయ మహాసభలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన ఎండి.ఇమ్రాన్‌ను నూతనంగా ఎన్నుకున్నారు. కాగా పట్టణస్థాయి నుండి ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శిగా, జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేసి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అంచలంచలుగా రాజకీయ ప్రస్తవన కొనసాగించి జాతీయ స్థాయికి ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన జాతీయ కౌన్సిల్ సభ్యులకు, రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతిభగల విద్యార్థులకు అండగా కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్



*మోటకొండూర్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*

ప్రతిభగల విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మోటకొండూర్ మండల పరిధిలోని నాంచారిపేట గ్రామానికి చెందిన ఎంబిఏ చదివేందుకు లండన్ వెళ్తున్న విద్యార్థిని గందమల్ల భవానికి కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ తరపు విమాన ఖర్చుల నిమిత్తం రూ.లక్ష ఆర్థిక సహాయన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవాని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, భవాని కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఫెర్టిలైజర్ అండ్ ప్రెటిసైడ్స్ షాపుల తనిఖీ



*మోటకొండూర్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*

మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిణి సుబ్బూరి సుజాత ఫెర్టిలైజర్ అండ్ ప్రెటిసైడ్స్ షాపుల తనిఖీలో భాగంగా బిల్లు బుక్కులను, నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేశారు. అనంతరం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకంలో భాగంగా కెవైసిఈ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వయోవృద్ధులకు ఇంటింటికి వెళ్లి కెవైసిఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈకెవైసిని తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుకాణదారులు గోరంటి గోపికృష్ణ, ఉప్పలంచి నరేందర్, గ్రోమోర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన దుర్గామాత ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

*మోటకొండూర్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*



మోటకొండూర్ మండల పరిధిలోని మాటూరు గ్రామంలో నూతన దుర్గామాత ఆలయ నిర్మాణానికి ఆలేరు నియోజకవర్గ నాయకులు, మోటకొండూర్ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి రూ.50 వేల దేవాలయ నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న స్కైలాబ్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఇల్లందుల మల్లేశ్, గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు బైరపాక నర్సింగ్, సామల ఉపేందర్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్, శ్రీను, ఉప్పలయ్య, ఆకుల స్వామి, నరేష్, మల్లేశ్ గౌడ్, శ్రీను, రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ ఆస్పత్రికి భూకేటాయింపు కొరకు వినతి

*బీబీనగర్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును బీబీనగర్ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ బుధవారం కలిశారు. బీబీనగర్ పరిధిలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు రాంమూర్తి, కళ్యాణ్ తదితరులు ఉన్నారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిసిన ఎంపిపి..ండలంలోని మహదేవ్‌పురం గ్రామంలో గల బ్రహ్మకుమారి సెంటర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని బుధవారం ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి నిర్వహకులు సునిత దిది తదితరులు ఉన్నారు.

## మార్వాడి జువెల్లరీ షాపు పెట్టొద్దంటూ తహశీల్దార్‌కు వినతి



*అడ్డగూడూర్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*

అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఓ మార్వాడి వ్యాపారి స్వర్ణకారుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలు ఉండగా అరకొర స్వర్ణకారులు కులవృత్తులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న తరుణంలో మండలంలో బట్టలషాపు కలిగిన మార్వాడి వ్యాపారి వెండి, బంగారం వస్తువులను తాకట్టు పెట్టుకుని అధిక వడ్డీ వ్యాపారం సాగిస్తునా్నడని మండలంలో జువెల్లరీ షాపు పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని తహశీల్దార్ దశరథకు స్వర్ణకారుల సంఘం తరఫున ఫిర్యాదు చేశారు. మా ఉపాధి కొల్లగొట్టొద్దని షాపు పెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలని తహశీల్దార్‌కు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు రాజపేట వెంకటరమణ, జిల్లా కార్యదర్శి శివకోటి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లి వెంకటాచారి, మారోజు శ్రీనివాసచారి, శివకోటి వేణు, జనార్ధనచారి, నరిసింహచారి, నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

*అడ్డగూడూర్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*

మండలంలోని చౌల్లరామారం గ్రామంలో మొదటిసారిగా తోట శ్రీధర్ తన వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటడం జరిగిందని ఉద్యావన అధికారి షేక్ నజీమ తెలిపారు. ఆమె మాట్లాడుతూ మొక్క మొదలు 22.36 సెంటీమీటర్లు ఉండి, మొక్క ఎత్తు ఒక మీటరు కలిగి 10 నుండి 12 ఆకులు కలిగి ఉన్న మొక్కను మాత్రమే ఎంచుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బి.అరుణకుమారి మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ వల్ల అధిక లాభాలు పొందవచ్చని ప్రతీ రైతు ఆయిల్‌ఫామ్ సాగు చేయాలని సూచించారు. ఇటీవల మండలం నుండి రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో ఆయిల్‌సాగు చేస్తున్న క్షేత్రాలను రైతులను తీసుకుని సందర్శించడం జరిగిందని, ఆయిల్‌ఫామ్ వల్ల రైతులు పంట మార్పిడే కాకుండా ఎక్కువ లాభాల పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌పామ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ మమత, ఏఈఓ స్వేత, రైతులు ఉమారాణి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శిరిడి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

*గుండాల, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*



మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో 16వ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పూజారి, వేద పండితులు శ్రీనివాస్ శర్మ మంత్రోచ్ఛరణలతో తెల్లవారుజామున కాగడ హారతి, క్షీరాభిషేకం, బాబా విశేష అర్చన, గణపతి పూజ, అఖండ దీప స్థాపనతో పాటు మధ్యాహ్నం హారతీ దేవతాహోమం నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్తులు సాయిబాబా విగ్రహాన్ని గ్రామాల్లో వీధులగుండా తిప్పుతూ బిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు జవాజు కృష్ణయ్య, ఎంపిటిసి కుంచాల సుశీల అంజిరెడ్డి, చిందం ప్రకాష్, ఆలేటి కృష్ణారెడ్డి, సిద్దారెడ్డి, బిక్షపతి, నర్సింహరెడ్డి, వెంకటనారాయణ, అండాలు, ఆకుల సుగున, సుదగాని రాంచంద్రయ్య, ఆవుల సురేందర్, ఉపేంద్రాచారి, అనీల్, అఖిల్, సాయికుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయండి

**భువనగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా ఈనెల 29న ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్న బారీ బహిరంగ సభలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధిహామి కార్మికులు, సన్నాచిన్నకారు రైతులు, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్ భువనగిరిలో జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో నాటి నుండి నేటి వరకు భూమిలేని నిరుపేదల కోసం అనేక భూపోరాటాలు నిర్వహించి ప్రభుత్వ భూములను పేదలకు పంచిన చరిత్ర మరియు ఇండ్ల స్థలాలు కూడా పంపిణీ చేసిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉన్నదని తెలియజేశారను. నేటికీ రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని




వాటన్నింటిని పేదలకు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి ఉన్న వారందరికీ ప్రతీ ఆరు నెలలకు ఒకసారి రైతుబంధు ఇస్తున్నట్లు భూమిలేని నిరుపేద దళిత, గరిజన వెనకబడ్డ తరగతులకు సంబందించిన పేదలకు ఐదు ఎకరాల చొప్పున రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభల సందర్భంగా 29న నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, వ్యాకాస జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర అద్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభలో బారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగదేవి సైదులు, జూకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు సల్లూరి కుమార్, గుంటోజి శ్రీనివాస్‌చారి, సిరిపంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటి సభ్యులు బొజ్జ బాలయ్య, సలివేరు ఎల్లయ్య, బోయ యాదయ్య, కొండాపురం యాదగిరి, కేతావత్ లక్ష్మి, దొడ్డి బిక్షపతి, మెతుకు అంజయ్య, వల్లంబట్ల శ్రీనివాసరావు, బొడ్డు కిషన్, ఎర్ర ఈషయ్య, పిట్ట రాములు, బొమ్మకంటి లక్ష్మినారాయణ, మెడబోయిన శ్రీనివాస్, సాలయ్య, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని వెదజల్లే ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వొద్దు

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ప్రజల ప్రాణాలకు హాని కలిగించి కాలుష్యాన్ని వెదజల్లే ఫార్మా కంపెనీలకు జిల్లాలో అనుమతులు ఇవ్వవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర ్గంలోని గట్టుప్పల్‌లో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం విస్మరించవద్దని, ప్రజల ఆశలను వమ్ము చేయవద్దన్నారు. ఎన్నికల ముందు మునుగోడు నియోజకవర్గంలో గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా గొల్ల, కురుమలకు నగదు బదిలీ నపేరుతో లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేసి వెంటనే వారి ఖాతాలను ఫ్రీజింగ్ చేయడం జరిగిందన్నారు. దీంతో గొల్ల, కురుమలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే అకౌంట్లను పున: ప్రారంభించాలని



డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో శ్రావణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, బొలుగూరి నర్సింహ, టి. వెంకటేశ్వర్లు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్డులకే పరిమితమైన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు

### -తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇన్‌చార్జీ పుల్లంల సతీష్

**మాడ్గులపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

మాడ్గులపల్లి మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామ పంచాయతీలలో హడావిడిగా ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు బోర్డులకు మాత్రమే పరిమితం కావడంతో నిరుపయోగంగా ఉన్నాయని తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇన్‌చార్జీ పుల్లంల సతీష్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ముందు యువకులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ఆదేశించగా ఆర్భాటంగా పనులు మొదలుపెట్టినప్పటికి అధికారులు బోర్డులు, కర్రలు పాదడంతోనే సరిపెట్టుకోవడం జరిగిందన్నారు. ఎక్కడికక్కడ పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రస్తుతం పోలీస్ సెలక్షన్స్ జరుగుతుండగా మండల పరిధిలోని గ్రామాలకు చెందిన యువకులు పోలీస్, ఎస్ఐ, కానిస్టేబుల్ ఈవెంట్స్ సెలక్షన్స్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు ఇబ్బందులు



పడుతున్నారన్నారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం పనులను సత్వరమే పూర్తిచేసి అభ్యర్థులు ఇక్కడ శిక్షణ పొందేందుకు అవసరమైన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పేరుకే క్రీడా ప్రాంగణం అని పేరు పెట్టి అరచేతిలో వైకుంఠ చూపే మాదిరిగా అధికారుల చేతలు ఉన్నాయి. తప్ప వీటితో యువతకు ఏలాంటి ఉపయోగం లేదన్నారు. గ్రామీణ యువత పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు శేఖర్, వెంకన్నకుమార్, రంజిత్, లక్కి, రవి, చందు, మహేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు అధిక సంఖ్యలో హాజరుకావాలి

**ఆలేరుటౌన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

పట్టణ కేంద్రంలో ఈ నెల 23న జరిగే జిందాషా మధార్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలను గంధం ఊరేగింపు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దర్గా సంరక్షకులు బీదని మధుకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక విలేకరితో మాట్లాడుతూ శుక్రవారం రోజున మధ్యాహ్నం 1 30 గంటలకు కాటమయ్య నగర్‌లోని బీదని కుమార్ ఇంటి నుండి రామసముద్రం బైపాస్ రోడ్‌లోగల జిందాషా మదార్ బాబా దర్గా వరకు గంధం ఊరేగింపు జరుగును అని తెలిపారు. ముఖ్యఅతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొ ంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి , జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, జిహెచ్ఎంసి డిప్యూటి మేయర్ మోతె శ్రీలత శోబన్‌రెడ్డి, మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మోరిగాడి మాధవి వెంకటేష్‌లు హాజరవుతారని తెలిపారు.



# మనస్తాపంతో వీఆర్ఏ ఆత్మహత్యాయత్నం

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ప్రభుత్వం పే స్కేల్ ఇస్తామని మోసం చేయడంతో పాటు సమ్మె చేసిన కాలానికి వేతనం ఇవ్వకపోవడంతో మనస్తాపం చెంది ఓ వీఆర్ఏ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది. బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాములబండ గ్రామానికి చెందిన మంత్రి వెంకటేశ్వర్లు గ్రామనికి పక్కనే ఉన్న కాకుల కొండారం గ్రామంలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం రెవిన్యూ వ్యవస్థను ప్రక్షాళణ చేయగా వీఆర్ఎలకు కూడా పే స్కేల్ ఇస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆశగా ఎదురు చూశారు. ఏళ్లు గడుస్తున్నా పే స్కేల్ అమలు చేయకపోవడంతో వీఆర్ఎల సంఘం ఆధ్వర్యంలో 80 రోజుల పాటు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మె కాలానికి సంబంధించిన వేతనం ప్రభుత్వం నిలిపివేయడంతో పాటు నేటికీ కూడా ఇవ్వలేదు. అటు వేతనం రాక, ఇటు పే స్కేల్ అమలు కాక తీవ్ర మనస్తాపానికి గురై వెంకటేశ్వర్లు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఈఎంఐ పద్ధతిలో తీసుకున్న వస్తువులకు నెలకు డబ్బులు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ వాళ్లు రోజు ఇంటికి తిరుగుతున్నారు. బుధవారం వెంకటేశ్వర్లు భార్య రాధ ఇంటి ముందు బట్టలు ఉతుకుతున్న సమయంలో ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. వెంటనే గమనించిన అతని భార్య కేక వేసి చుట్టుపక్కల వారిని పిలవడంతో వెంకటేశ్వర్లును జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు వెంకటేశ్వర్లు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపారు.

# మన ఊరు మన బడి పనుల అభివృద్ధిపై సమీక్ష సమావేశం



**నల్లగొండ కలెక్టరేట్,21డిసెంబర్,ప్రభాతవార్త:**

నల్లగొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లోమన ఊరు మన బడి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం బుధవారం ఇడబ్ల్యూఎస్ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. నల్లగొండ జిల్లాలో జరగుతున్న మన ఊరు మన బడి పనుల నిర్వహణ, పర్యవేక్షణపై సంబందిత శాఖ అధికారులతో , విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మన ఊరు మన బడి పనుల అభివృద్ధి ,వేగవంత ంగా నిర్వహణ తదితర విషయాలపై సంబందిత అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి,సంబందిత ఇంజనీర్లు, పంచాయితీరాజ్ తిరుపతయ్య, అర్‌అండ్‌బి శాఖ ఈఈ , టిఎంఐ డబ్ల్యూఐడిసి కె. రామచంద్రం, డిఇలు శైలజ, శివకుమార్; రమేష్ కుమార్, ఏఈలు సైట్ ఇంజనీర్లు, సంబందిత మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పీ

**మర్రిగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



దేవరకొండ డిఎస్పీ ఎం. నాగేశ్వరరావు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. వార్షిక సాధారణ తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించి కేసు ఫైల్స్‌ను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సిఐ విఠల్‌రెడ్డి, ఎస్ఐ సైదబాబు, సిబ్బంది వెంకటేశ్వరరెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.